
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 25, ఆగష్టు 2023 16 పేజీలు




# పునరావాస పనులు వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్**

మర్రిగూడ, ఆగస్టు 24 ప్రభాతవార్త

డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న శివన్నగూడెం, కిష్టరాయినిపల్లి రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితు లకు సహాయ పునరావాస చర్యలు వేగవ ంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను

# కాంగ్రెస్.. కసరత్తు

- గెలుపు గుర్రాలపై దృష్టిసారించిన కాంగ్రెస్
- టిక్కెట్లు ఖరారు చేయనున్న ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ
- నేడు దరఖాస్తుల స్వీకరణ తుది గడువు
- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకంగా మారిన ఎన్నికలు






**ప్రభాతవార్త, సూర్యాపేట**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. బిఆర్ఎస్ అధిష్టానం అభ్యర్థులను ప్రకటించి ముందు వరుసలో ఉండగా కాంగ్రెస్, బిజెపి తదితర పార్టీల అభ్యర్థులు టిక్కెట్లు ఇచ్చే విషయమై పరిశీలిస్తున్నాయి. జాతీయ పార్టీ, రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై దృష్టిసారించింది. గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇవ్వాలని పరిశీలిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తరువాత రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకోలేకపోయింది. ఈసారైనా అధికారం హస్తగతం చేసుకోవాల నే దృఢసంకల్పంతో గట్టి అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం నిమగ్నమైంది. ఈ నేపథ్యంలోనే ఆశావహుల నుండి ఆయా నియోజకవర్గాల వారీగా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నెల 18న హైద్రాబాద్ గాంధీభవన్‌లో ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. నేటితో ధరఖాస్తుల గడువు ముగియనుంది.**

ఆ తరువాత వచ్చిన ధరఖాస్తులను ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ పరిశీలించి అభ్యర్థులను ఖరారు చేయనుంది. అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుని ఒకటికి రెండుసార్లు ఆలోచించి గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చేందుకు ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ కసరత్తు చేస్తుంది.


2లో..







# తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం

**: కేంద్ర మాజీ మంత్రి బసనగౌడ్ పాటిల్**

చౌటుప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధిక స్థానాల్లో బిజెపి గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని కేంద్ర మాజీ మంత్రి, కర్నాటక ఎమ్మెల్యే బసనగౌడ్ పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి చౌటుప్పల్, నారాయణపురం మండలాల ప్రభాస్ యోజన సమావేశం దామెరలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి నాయకులు, 2లో...

# ఆపరేషన్ చంద్రయాన్ 3లో పాల్గొన్న నేరేడుచర్లవాసి




నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 24 ప్రభాతవార్త

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చంద్రయాన్ 3 విజయవంతంగా చంద్రుడి దక్షిణ ధృవంపై ప్రజ్ఞాన్ రోవర్‌నుచంద్రునిపై దింపిన ఇస్రో శాస్త్రవేత్తల బృందంలో నేరేడుచర్లకు చెందిన సహకార సంఘంలో పని చేస్తూ ఉద్యోగవిరమణ చేసిన వేనేపల్లి సత్యనారాయణరావు లలిత దంపతుల




## వానాకాలం వరి ధాన్యం సేకరణపై కార్యాచరణ

# ప్రణాళిక రూపొందించాలి

**: అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

వచ్చే వానాకాలం 2023 24 సీజన్‌కు వరి ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధనపు కలెక్టర్ చాంబర్‌లో వచ్చే వానాకాలం 2023 24 సీజన్ వరి ధాన్యం సేకరణపై వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో చర్చించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే

# జరిమాన, జైలు తప్పదు

**మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ ముగ్గురికి జైలు, జరిమాన**

**ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పి హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 10 మందిని కోర్టులో హాజరుపరచగా 2వ క్లాస్ మెజిస్ట్రేట్ కె. శిరీష నల్లగొండ పట్టణానికి చెందిన ఒక్కరికి అయిదు రోజులు జరిమానా ఒక్కరికి రెండు రోజులు ఒక్కరికి ఒక రోజు విధించడం జరిగిందని తెలిపారు. మిగిలిన వ్యక్తులకు మొత్తం రూ. 13,500 జరిమానా విధించారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా 2లో...




# కాంగ్రెస్.. కసరత్తు

(మొదటి పేజీ తరువాయి..)

గత దశాబ్ద కాలంగా ప్రతిపక్షంలో ఉంటూ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల తరుపున పోరాడుతుంది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ఆందోళనలు చేపడుతూ ప్రజల్లో ఉంటుంది. ఈ సారైనా ప్రజలు ఆదరించి ఆశీర్వదించి పట్టం కడతారని కాంగ్రెస్ నాయకులు కంటున్న కలలు ఎంత మేరకు నెరవేరుతాయో పనిచేస్తూ పోతూ ప్రజల తీర్పుకై ఎదురు చూడక తప్పదు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది మేమే తెచ్చింది మేమే అంటున్న కాంగ్రెస్ చేసే మూడవ ప్రయత్నమైనా ముడిపడుతుందా, అధికారం చేజిక్కించుకుంటుందా అనేది కాంగ్రెస్ నాయకుల ఐక్యతా రాగం, ప్రజా తీర్పుపై ఆధారపడి ఉంది. జరగబోయే ఎన్నికలను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని సమాయాత్తమవుతుంది. ఎన్నికలు కాంగ్రెస్‌కు సవాలుగా మారాయి. తెలంగాణ రాష్ట్రం ఇచ్చి అధికారంలోకి రాకపోవడం వారిని ఆందోళనకు గురి చేస్తుంది. ఈ నేపథ్యంలోనే టిక్కెట్లు ఆశించే ఆశావహుల నుండి ధరఖాస్తులు స్వీకరించి గెలుపు గుర్రాలకు టిక్కెట్లు కట్టబెట్టేందుకు కసరత్తు ప్రారంభించారు. సెప్టెంబర్ మొదటి వారంలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఖరారు చేయనున్నట్లు సమాచారం. కోదాడ నియోజకవర్గం నుండి నలమాద పద్మావతిరెడ్డి, పందిరి నాగిరెడ్డి టిక్కెట్ కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం నుండి కుందూరు రఘువీర్‌రెడ్డి, కేతావత్ శంకర్‌నాయక్, అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి, రామలింగయ్యయాదవ్ ధరఖాస్తులు చేసుకున్నారు. నల్లగొండ నియోజకవర్గం నుండి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుబ్బాక నర్సింహారెడ్డి, తండు సైదులుగౌడ్ ధరఖాస్తులు చేశారు. దేవరకొండ నుండి నేనావత్ బాలునాయక్, కేతావత్ భీల్యా నాయక్, నేనావత్ కిషన్‌నాయక్ ధరఖాస్తులు చేసుకున్న వారిలో ఉన్నారు. మునుగోడు నుండి చల్లమల కృష్ణారెడ్డి, పాల్వాయి స్రవంతిరెడ్డి, పున్నా కైలాష్‌నేత ధరఖాస్తులు చేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి కుందూరు జానారెడ్డి, కుందూరు జైవీర్ ధరఖాస్తులు చేయగా ఆలేరు నుండి బీర్ల అయిలయ్య యాదవ్, కుడుదుల నగేష్, పోరెడ్డి అయోధ్యరెడ్డి, కల్లూరి రామచంద్రారెడ్డి ధరఖాస్తులు చేసుకున్నారు. భువనగిరి నియోజకవర్గం నుండి కసిరెడ్డి నారాయణరెడ్డి, పోత్నక్ ప్రమోద్‌కుమార్, పంజాల రామాంజనేయులుగౌడ్, పచ్చిమట్ల శివరాజుగౌడ్ ధరఖాస్తులు చేశారు. సూర్యాపేట నుండి రామిరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి, ఎలగందుల రాము ధరఖాస్తులు సమర్పించారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి అద్దంకి దయాకర్, అన్నెపర్తి జ్ఞానసుందర్, గుడిపాటి నర్సయ్య, భాషపంగు భాస్కర్, నాగారి ప్రీతమ్, ఇటికాల చిరంజీవి, కరెపాటి యుగంధర్, వడ్డేపల్లి రవిలు ధరఖాస్తులు చేసుకున్నారు. నేడు కూడా మరికొందరు టిక్కెట్ల కోసం ధరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంది. ఈలోపు వివిధ పార్టీల నుండి అసమ్మతి వాదులను కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు నాయకులను ఆహ్వానిస్తున్నారు. పలు జిల్లాల్లో కాంగ్రెస్‌లో చేరికల పర్వం కొనసాగుతూనే ఉంది.

ఈ నెల 26న చేవెళ్లలో జరిగే కాంగ్రెస్ సభకు ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే రానున్నారు. ఈ సభలో కూడా పలు పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు ఉంటాయని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్, బిజెపిలపై ప్రజా చార్జిషీట్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టింది. తిరగబడదాం తరిమికొడదాం అంటూ బిజెపి, బిఆర్ఎస్‌లు తోడు దొంగలంటూ కరపత్రాల ప్రచారం కాంగ్రెస్ చేపట్టింది. సదరు కరపత్రాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను పేర్కొంటూ ప్రచారం చేపడుతున్నారు.

రాష్ట్రంలో నెలకొన్న అవినీతిని ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల టిక్కెట్లు ఖరారు కాగానే ప్రచార హోరు ఉపందుకోనుంది. ఈ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చి అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనే ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రయత్నాలు ఏ మేరకు ఫలించనున్నాయో వేచి చూడాలి. రాష్ట్రంలో నిశబ్ద విప్లవం కొనసాగుతుందని ప్రజలు కాంగ్రెస్ పట్ల విశ్వాసంతో ఉన్నారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలను కాంగ్రెస్ గెల్చుకుంటుందని నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# వానాకాలం వరి ధాన్యం సేకరణపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం 2023 24 సీజన్‌లో జిల్లాలో 4 లక్షల 27వేల 964 ఎకరాలలో వరిసాగు జరుగుతుందని 10లక్షల 61వేల 144 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుందని ఇందులో సుమారు 5లక్షల మెక్రటిక్ టన్నులు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అందచనా అని తెలిపారు. అక్టోబర్ చివరి వారం నుండి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం వుందని, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, సహకార శాఖ, తూనికలు కొలతలు శాఖ, మిల్లర్లు అక్టోబర్ 1 నుండి కార్యాచరణ ప్రణాళికతో వరి ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో 274 కొనుగోలు కేంద్రాలు, ఐకెపి, పిఏసిఎస్ ద్వారా ఏర్పాటుకు ప్రాథమికంగా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతుల నుండి ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు 2203 రూపాయలు సాధారణ రకం క్వింటాల్‌కు రూ. 2183 మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. గన్నీలు ఒక కోటి 25లక్షలు అవసరం అవుతాయని 72లక్షలు వున్నట్లు పౌర సరఫరాల సంస్థ గన్నీలు సమకూర్చుకోవాలని అదేవిధంగా రవాణాకు ఏర్పాట్లు చేయాలని పౌరసరఫరాల డియంను ఆదేశించారు. తూనికలు కొలతలు శాఖ తూకం యంత్రాలు పై స్టాంపింగ్ చేయాలని అన్నారు.రైస్ మిల్లర్లు సియంఆర్ డెలివరీ చేయడానికి గోదాంలో కావలసిన స్థలం ఏర్పాటు చేయాలని ఎఫ్‌సిఐ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డియం నాగేశ్వర్‌రావు, వ్యవసాయ శాఖ జెడి సుచరిత, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధనపు పిడి శైలజ, ఎఫ్‌సిఐ మేనేజర్ శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు యాదగిరి, బాబీ పాల్గొన్నారు.



## లక్ష్మణాపురం ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్

నాంపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మణాపురం ప్రాజెక్టును గురువారం జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ నిర్మాణం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. 5.686 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. అటవీ క్లియరెన్స్ స్టేజ్ 1లో ఉందని వివరించారు. అనంతరం ఆర్అండ్ఆర్ కాలనీ మౌళిక వసతులు పరిశీలించారు. అంతర్గత డ్రైనేజీ, విద్యుత్, మంచి నీటి ట్యాంకు నిర్మాణాలు పూర్తి చేసినట్లు, మిషన భగీరథ ద్వారా తాగు నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్‌డివో శ్రీరాములు, డిండి ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు, శివన్నగూడెం ఈఈ రాములు, క్రిష్టరాయినిపల్లి ఈఈ యలమందయ్య, తహసీల్దార్లు ఉన్నారు.

# పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



మర్రిగూడ, ఆగస్టు 24 ప్రభాతవార్త

మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డాక్టర్లు, డెలివరీల గురించి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల పట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవో శ్రీరాములు తదితరులు ఉన్నారు.

# పునరావాస పనులు వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ మండలంలోని శివన్నగూడ రిజర్వాయర్‌ను పరిశీలించారు. శివన్నగూడెం రిజర్వాయర్ వద్ద ఇరిగేషన్‌ను పరిశీలించి రెవిన్యూ అధికారులతో ప్రాజెక్టు సామర్థ్యం గురించి తెలుసుకున్నారు. 11.96 టిఎంసి నిల్వ సామర్థ్యంతో 1.55 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరందించేలా నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. శివన్నగూడెం రిజర్వాయర్ నిర్వాసిత గ్రామాలైన నర్సిరెడ్డిగూడెం, వెంకేపల్లి తండా, వెంకేపల్లి, చర్లగూడెం ముంపు గ్రామాల ప్రజలను ఆర్అండ్ఆర్ కాలనీలో ఏర్పాట్లు, ప్లాటింగ్ వేగవంతం చేయాలన్నారు. నర్సిరెడ్డిగూడెం వారికి చింతపల్లి మండలంలో ఆర్అండ్ఆర్ కాలనీలో ప్లాటింగ్ చేస్తున్నట్లు, వెంకేపల్లి తండా, వెంకేపల్లి, చర్లగూడెం వారికి అంతంపేటలో ఆర్అండ్ఆర్ కాలనీకి 79 ఎకరాలు దేవదాయ శాఖ భూమిని సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ భూమికి పిడి నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. నర్సిరెడ్డిగూడెం, క్రిష్టరాయినిపల్లి ముంపు నిర్వాసితులకు కూడా ప్లాటింగ్ చేసి వెంటనే ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని పంచాయితీరాజ్, ఇంజనీరింగ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్‌డివో శ్రీరాములు, డిండి ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు, శివన్నగూడెం ఈఈ రాములు, క్రిష్టరాయినిపల్లి ఈఈ యలమందయ్య, తహసీల్దార్లు ఉన్నారు.

# తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం : కేంద్ర మాజీ మంత్రి బసనగౌడ్ పాటిల్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజా ప్రతినిధులు, ఇంచార్జీలు, బూతు అధ్యక్షులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇక నుంచి ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, దోనూరి వీరారెడ్డి, ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి, దూదల భిక్షం, పబ్బు రాజు, పోలోజు శ్రీధర్‌బాబు, ఉబ్బు వెంకటయ్య, రిక్కల సుదాకర్‌రెడ్డి, మొగుదాల రమేష్‌గౌడ్, రామనగోని శంకర్, సూరపల్లి శివాజీ, ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, జక్కర్తి గిరి, బొతరాజు సత్యం, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సందగళ్ల సతీష్, ఉప్పల లింగస్వామి, రాదారపు సత్తయ్య, కరంటోతు బిక్షపతి నాయక్, కొనరెడ్డి నర్సింహా, వంగరి రఘు, శ్రీను, రాజు, జంగమయ్య, వెంకటరెడ్డి, శేఖర్‌రెడ్డి, చంద్రయ్య, స్వామి, బాల్‌రెడ్డి, యాదయ్య, అశోక్, బాలరాజు తదితరులున్నారు.

# ఆపరేషన్ చంద్రయాన్ 3లో పాల్గొన్న నేరేడుచర్లవాసి

(మొదటి పేజీ తరువాయి..)

ఇస్రో టెలిమెట్రి టాకింగ్ కమాండ్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. అంతరిక్ష పరిశోధన సంస్థలో 14 సంవత్సరాల అనుభవం కలదని, బుధవారం ఇస్రో చేపట్టిన చంద్రయాన్ 3లో ల్యాండింగ్ ఆపరేషన్‌లోకీలక టీంలో మెంబర్‌గా పని చేసినట్లు తెలిపారు. 2015లో ఇస్రో ఎక్సలెంట్ అవార్డుతోపాటు 2017లో యంగ్ సైంటిస్ట్ అవార్డ్ అందుకున్నట్లు శ్రవణ్‌కుమార్ తెలియజేశారు. నేరేడుచర్లలోని క్రాంతి పబ్లిక్ స్కూల్‌లో 8వ తరగతి వరకు 9, 10 తరగతులు కోదాడలోని కోదాడ పబ్లిక్ స్కూల్‌లో, ఇంటర్మీడియట్ కోదాడ క్రాంతి కాలేజీలో, బిటెక్ హైదరాబాద్‌లోని జెఎన్‌టియులో విద్యనభ్యసించినట్లు తెలిపారు. చంద్రయాన్ 3లో పాల్గొన్నందుకు తల్లిదండ్రులతోపాటు బంధుమిత్రులు, నేరేడుచర్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ రోడ్డు ప్రమాణాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతోపాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు తమ వెంట వాహనానికి సంబంధించిన సరియైన పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని అని పేర్కొన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపరాదని ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్‌రెడ్డి

బీబీనగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త



మూడో సారి భువనగిరి నియోజవకర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పైళ్ల శేఖర్‌రెడ్డిని ఎంపిక చేసి సిఎం కేసిఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం సింగిల్‌విండో ౘైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ సభ్యుయు నరహరి, బీబీనగర్ మండల మైనార్టీ నాయకులు అస్గర్ అలీ, యూత్ సంయుక్త కార్యదర్శి వడకాల శివకుమార్‌గౌడ్, నెమురగొమ్ముల మాజీ ఎంపిటిసి జంగయ్యగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మల్లేశం, లోకాదాస్ శివ శంకర్, డి.సుదర్శన్, కోమట ిరెడ్డి కృష్ణారెడ్డి, కురుమిండ్ల భూపాల్‌టెడ్డి, దేవేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## రాయరావుపేట చెరువును పరిశీలించిన హెచ్‌పిసిఎల్ బృందం

బీబీనగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలోని ఊర చెరువును ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ సూచన మేరకు హెచ్‌పిసిఎల్ డిజిఎం పూనం ప్రకాష్ ఆదేశాలతో టర్మినల్ మేనేజర్ రాజేశ్వరరావు గురువారం సందర్శించి పరిశీలించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కట్టను పటిష్టవంతం చేసేందుకు హెచ్‌పిసిఎల్ యాజమాన్యం ముందుకు వచ్చి సుమారు రూ.30 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు సర్పంచు బొర్ర సంతోష రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రంగోల మంజుల, జంగయ్య, యర్కల సత్యనారాయణ తదితరులున్నారు.

## మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రత్యేక పూజలు

చౌటుప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో మునుగోడు బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత తొలి సారి నియోజవకర్గ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి గురువారం బిఆర్‌ఎస్ శ్రేనులు ఘన స్వాగతం పలికాయి. దండుమల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భారీ కార్ల కాన్వాయితో మునుగోడుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ప్రచార వాహనంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సింగిల్‌విండో ౘైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నారాయణ పురం జెడ్పీటిసి వీరమల్ల బానుమతి వెంకటేశంగౌడ్, బిఆర్‌ఎస్ నాయకులు సిద్దిపేట శేఖర్‌రెడ్డి, ఢిల్లీ మాదవరెడ్డి, నిరంజన్‌గౌడ్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్‌రావు, పెద్ద సంఖ్యలో బిఆర్‌ఎస్ నాయకులు, అభిమానులు తదితరులున్నారు.

## లక్ష్మీదేవిగూడెం-రాఘవాపురం రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

బీబీనగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త



లక్ష్మీదేవి గూడెం నుంచి రాఘవాపురం వరకు గల రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని లక్ష్మీదేవిగూడెం సర్పంచు ధర్మ బస్వారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం రోడ్డు పనుల పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మండల సర్పంచు ధర్మా బస్వారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర  భంగా ఆయన మాట్లాడుతూ రాఘవాపురం-లక్ష్మీదేవిగూడెం రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మూడు సం.రాలు గడుస్తున్నా నేటి వరకు పనులు చేపట్టకపోవడం దారుణమన్నారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర  ఇబ్బందులకు గురౌతున్నారని, ప్రభుత్వం, అధికారులు స్పందించాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యేకు కేవలం ఓట్ల కోసమే తప్పా ప్రజల సమస్యలు పట్టించుకునే సమయం లేదని ఎద్దేవ చేశారు. ఈ రోడ్డు పనులు చేయకపోతే రానున్న రోజుల్లో తగిన బుద్ది చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, వార్డు సభ్యులు జిలకపల్లి మల్లేశం, నోముల ప్రభాకర్‌రెడ్డి, నోముల కొండల్‌రెడ్డి, నోముల మధుసూదన్‌రెడ్డి, దొడ్డి భిక్షపతి, ఎల్లయ్య, చంద్రయ్య, కె.యాదగిరి, బాలయ్య, గూడూరు నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, నోముల బలరాంరెడ్డి, బసవారెడ్డి, ఎల్లంల ఐలయ్య, కుక్కలకొండ సుధాకర్, నరసింహా తదితరులున్నారు.

## పులిచర్లను మండలంగా ప్రకటించాలి

పెద్దవూర, ఆగస్టు 24 ప్రభాతవార్త:



మండలంలోని పులిచర్ల గ్రామపంచాయతీని మండలంగా ప్రకటించాలని మండల సాధన కమిటీ సభ్యులు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం  పెద్దగుమ్మడం సర్పంచ్, ఉపసర్పంచ్, ఆగ్రామ పెద్దల పిలుపు మేరకు పులిచర్ల మండల సాధన కమిటీ వారు ఆ గ్రామానికి వెళ్లారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పెద్దగుమ్మడం గ్రామపంచాయతీకి ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్నటువంటి పులిచర్ల గ్రామం మండలం అయితే వారికి జరిగే ప్రయోజనాలను వివరిస్తూ ఆ  గ్రామస్తులు అవగాహన కల్పించడం జరిగింది.  ఈ కార్యక్రమంలో ఆగ్రామ సర్పంచ్ సతీష్, ఉపసర్పంచ్ వన్నె కంటి సైదులు, పంగ సైదులు, గురవయ్య, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, ధనయ య్య, బొమ్మ వెంకటేశ్వర్లు, చంద్రవంక వెంకటయ్య, వెంకటయ్య, రాజబాబు, గోవిందు, లొట్టిపెల్లి శ్రీను, రమావత్ లక్ష్మణ్‌నాయక్, లాలు నాయక్, దేవసాని పుల్లారెడ్డి, కూన్‌రెడ్డి ముత్యపురెడ్డి, బుడిగపాక లక్ష్మయ్య బీరవెల్లి వెంకట్‌రెడ్డి, ఈ శ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన వైస్ ఎంపిపి రాజు

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త



నారాయణపురం మండలం పొర్లగడ్డ తండా అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నిధులతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ పనులను గురువారం వైస్ ఎంపిపి రాజు  ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సునిత తుకారం, ఉప సర్పంచు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, గిరిజనులు తదితరులున్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన,నిర్ధారణ పరీక్షలు

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 24:



హాలియా ప్రాథమిక అరోగ్య కేంద్రంలో స్వస్తవ క్యాన్సర్ కేర్ హైదరాబాద్, రోటరీ క్లబ్ మిర్యాలగూడ వారి సహాకారంతో బుధవారం క్యాన్సర్‌ప అవగాహన, నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని ఏఎన్‌ఎమ్‌లకు, అశా వర్కర్లకు వైద్య పరీక్షలు నిర్వహించి క్యాన్సర్‌పై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. అనంతరం వజ్రతేజ రైస్ ఇండస్ట్రి మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి డాక్టర్లకు, సిబ్బందికి భోజన వసతిని కల్పించారు. కార్యక్రమంలో స్వస్తవ సెక్రటరీ డాక్టర్ చతుర్వేది, రోటరీ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రమణ్యం, రేపాల అంతయ్య, గౌరు దయాకర్, కుక్కడపు రాంమూర్తి, కుక్కడపు రమేష్, హాలియా హెల్త్ అఫీసర్ రామకృష్ణ, అరోగ్య సిబ్బంది, అశాలు, ఏఎన్‌ఎమ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమకారులపై రౌడీషీట్లను ఎత్తివేయాలి: వర్ర వెంకట్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 24:



తెలంగాణ మలిదశ ఉద్యమకారులపైన ఉన్న రౌడీషీట్లను తక్షణమే ఎత్తివేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అనుముల మండల తహసీల్దార్ ముందు బైండోవర్ అయిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు కావస్తున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం తమపై ఉన్న రౌడీషీట్లను ఎత్తివేయకపోవడం దురదుష్టకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాదన కోసం ఉద్యమంలో మలిదశ ఉద్యమారులుగాను, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాల రౌడీషీట్లుగా మారమని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మలిదశ ఉద్యమకారులపై ఉన్న రౌడీషీట్లను ఎత్తివేయాలని కోరారు. తహసీల్దార్ ముందు బైండోవర్ అయిన వారిలో మలిదశ ఉద్యమకారులు గుంటుక మధుసూదన్‌రెడ్డి, షేక్ హుస్సేన్, కోనేటి శ్రీను, వర్ర రామకృష్ణారెడ్డిలు ఉన్నారు.

## బీఅర్‌ఎస్ అభ్యర్థిగా భగత్‌కు సాగర్‌లో పోటీ చేసే అర్హత లేదు: కంకణాల నివేదితరెడ్డి

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 24:



హామీలు అమలుపరచడంలో విఫలమైన బీఅర్‌ఎస్ అభ్యర్థిగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నోముల భగత్‌కు పోటీ చేసే అర్హత లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు కంకణాల నివేదితారెడ్డి అన్నారు. బుధవారం హాలియాలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజక వర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని మంగళవారం శాంతి యుతంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ల ముందు ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులను ఎమ్మెల్యే తన అనుచరులతో దాడి చేయించడం చేతకాని తనానికి నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా పట్టిపట్టన్నట్లు ఉంటున్నారన్నారు. సాగర్ నియోజకవర్గంలో ఇంత వరకు ఒక్క డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించలేదని, నిరుద్యోగ బృతి ఇవ్వలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# అవినీతి రహిత కోదాడ నా లక్ష్యం: అంజి యాదవ్

*కోదాడ టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త*

నా జీవితం ప్రజా సేవకే అంకితమని, అవినీతి రహిత కోదాడే లక్ష్యంగా కోదాడ నియోజకవర్గం మొత్తం పర్యటిస్తున్నానని డాక్టర్ అంజియాదవ్ అన్నారు. గురువారం మన ఊరుకు మన గడపకు మన అంజన్న కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహజంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో గత ఐదేళ్లలో జరిగిన అవినీతి అ క్రమాలు ప్రజలు చూస్తున్నారన్నారు. ఇంకా గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు అందక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతూ పిల్లల్ని స్కూల్‌కు కూడా పంపించలేని జీవితాలు నియోజకవర్గంలో కోకొల్లలుగా ఉన్నాయన్నారు. అధికార పార్టీ, అసమ్మతి నాయకులు, ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్నికలు వస్తున్నాయంటే సీటు మీద ఉన్న ప్రేమ ప్రజల సమస్య మీద కనిపించడం లేదనిఇ వారు ఎక్కడైనా కోదాడ నియోజకవర్గ సమస్యలపై గళమెత్తిన చరిత్ర దాఖలాలు లేవన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారన్నారు. ఎటువంటి వాళ్లు అధికారంలోకి వస్తే నియోజకవర్గం బాగుపడుతుందో వారికి బాగా తెలుసునన్నారు. నియోజకవర్గంలో కొత్త తరాన్ని యువతను కోరుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో తాను నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు తనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేశినేని రాజశేఖర్ నాయుడు, తోట కమలాకర్, వినయ్, శ్రీకాంత్, కతిమాల వెంకన్న, బండి గోపి, అల్లేబోయిన పవన్, గుంజ నవీన్, మొండితోక బాబు, జానకిరాములు, బాలు, గణేష్, బాలాజి, సైదులు, కిషన్, శ్రీవాణి, వీరలక్ష్మి, సునీత, రమణ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చేయడంలో యువత ముందుండాలి

*కోదాడ రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త*

అనారోగ్యంగా ఉన్న వారికి అవసరమైన రక్తదానం చేయడంలో యువత ముందుండాలని డాక్టర్ శ్రీపతిరెడ్డి పేరొ ్కన్నారు. గురువారం కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, తిరుమల పారా మెడికల్ కళాశాలలు సంయుక్త ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మానవ జీవితం ఉన్నతమైనదని అందు వలన అందరూ ఆరోగ్యవంత ంగా జీవించాలంటే ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. అనారోగ్యంగా ఉన్న వారికి అవసరమైన రక్తదానం చేయడంతో యువత ముందుండాలన్నారు. కోదాడలో నర్సింగ్, పారామెడికల్ కళాశాలలు స్థాపించానని అందులో ప్రభుత్వ కళాశాలలో చదివిన పేద విద్యార్థులకు ఉచిత విద్యావకాశం కల్పిస్తానని ఆయన తెలిపారు. ప్రముఖ గైనకాలజిస్టు ప్రమీలా శ్రీపతి రెడ్డి మాట్లాడుతూ అమ్మాయిలు పరిస్థితులకు అనుకూలంగా ఆరోగ్య సూత్రాలను పాటించాలని, రక్తహీనత లోపం ఉన్న వారు పౌష్టికాహారం తీసుకోవాలని, బాలికలు రుతుస్రావం సంబంధిత విష యాలపై అవగాహన చేసుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రతను పాటించినప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని, బాలికలు రక్తహీనతను కలిగి ఉన్న వారందరికీ ఉచితంగా ఐరన్ టానిక్ పంపిణీ చేస్తానని, అలాగే రక్త పరీక్షలు నిర్వహించి గ్రూప్ తెలియజేస్తామన్నారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరు కూడా సామాజిక సేవా మార్గంలో పయనించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలకు ఉచితంగా వైద్యం చేస్తానని అన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్లు శ్రీపతి, ప్రమీలా శ్రీపతిరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, అధ్యాపకులు జి. శ్రీనివాస్, జ్యోత్స్న, దేవమణి, లక్ష్మీనారాయణ, యాదగిరి, బలభీమారావు, రాజేష్, రత్నకుమారి, రమేష్, మారంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తిరుమల, సైదులు, సుజాత, జ్యోతి, వీరయ్య, మమత, డిఎస్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందని నష్టపరిహారం

*నడిగూడెం, ఆగస్టు 24 ప్రభాతవార్త*

జూలై మాసంలో కురిసిన భారీ వర్షాలకు వరి, మొక్కజొన్న తదితర పంటలు దెబ ్బతినగా నష్టపరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయలేదని రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు అన్నారు. ఎకరానికి రూ. 10 వేలు నష్టపరిహారం అందిస్తామని మొ ండిచెయ్యి చూపారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన ముఖ్యమంత్రి రైతుల పరిస్థితులను గుర్తించి నష్టపరిహారం ఇస్తామని ప్రకటించారు. కొంత కాలంగా రైతులు పరిహారం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. వెంటనే పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. అదే విధంగా వరి నాట్లు ఎండి పోతున్న ఒదున సాగర్ నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోర్లు, బావుల కింద వేసిన వరి నాట్లు తీవ్ర ఎండలు, ఉక్కపోతతో ఎండిపోతున్నాయన్నారు. మరో రెండు, మూడు రోజులు వాతావరణం ఇదే విధంగా ఉంటే పూర్తి స్థాయిలో వరి నాట్లు ఎండిపోతాయన్నారు. రైతుల పరిస్థితులను గమనించి సాగర్ నీరు విడుదల చేయాలని వీరాంజనేయులు కోరారు.

# దళితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయాలి

*మునగాల, ఆగస్టు 24 ప్రభాతవార్త*



మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామంలోని సరే ్వ నెంబర్ 1100లో 2004లో నాటి ప్రభుత్వం దళితుల కోసం కోసం కొనుగోలు చేసిన 1.7ఎకరాల భూమికి సంబంధించిన పట్టాలను వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేయాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతునా ్నరు. 2004లో కొనుగోలు చేసిన భూమిని ప్రభుత్వాలు, పాలకులు మారడం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కారణం, స్థానిక నాయకుల నిర్లక్ష్యం కారణంగా నేటికీ పట్టాలు పంపిణీ చేయలేదన్నారు. పట్టాలు నేటికీ తహసీల్దార్ కార్యాలయంలోనే ఉన్నాయన్నారు. ప్రభుత ్వం, అధికారులు వెంటనే లబ్దిదారులకు సదరు పట్టాలు పంపిణీ చేయాలన్నారు.

# గాదగోని కుటుంబానికి దైద రవీందర్ పరామర్శ

*కట్టంగూర్, ఆగస్టు 24 ప్రభాతవార్త*



మండలంలోని బొల్లేపల్లికి చెందిన గాదగోని శంకరయ్యగౌడ్ మృతిచెందడంతో గురువారం టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ కా ంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి దైద రవీందర్ ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈసంద్భంగా శంకరయ్యగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రూ.ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్య క్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ఎంపిపి వల్లపు నాగలక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచి జంజిరాల వెంకన్న ,తాటి శ్రీను, అంజి, నాగరాజు, చింతల నగేష్, వెంకట్‌రెడ్డి, యాత వెంకన్న, ముత్తయ్య యాదవ్ పాల్గొన్నారు.




# రూ. 5 వేలు ఆర్థిక సహాయం

*నడిగూడెం, ఆగస్టు 24 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన బండారు సైదులు అనారోగ్యానికి గురై మృతి చెందగా దాత ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ వెంకన్న గురువారం రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు.

# చంద్రయాన్ - 3 విజయవంతం పట్ల హర్షం

*అనంతగిరి, ఆగస్టు 24 ప్రభాతవార్త*

చంద్రయాన్ -3 విజయం దేశానికి గర్వకారణమని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యుడు గద్దె రాంబాబు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ అంతరిక్ష ప్రయాణం నిజంగా హద్దుల్లేని అభిరుచి, పట్టుదలకు నిదర్శనమన్నారు. సైకిళ్లు, ఎదు ్దల బండ్లను ఉపయోగించి రాకెట్ భాగాలను తరలించే రోజుల నుండి నేడు చంద్రుని దక్షిణ ధృవంపై అంతరిక్ష నౌకను దింపే వరకు దిగ్విజయంగా సాగిందన్నారు. చంద్రయాన్ - 3 విజయంతో అంతరిక్ష ప్రయోగాల్లో భారత్ ప్రపంచానికి పెద్దన్నగా మారిందన్నారు. ఇందులో భాగమైన శాస్త్రవేత్తలందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

# సరిపడా పాఠ్య పుస్తకాలు అందజేయాలి

*నడిగూడెం, ఆగస్టు 24 ప్రభాతవార్త*

విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు మాసాలు గడిచినా నేటికీ విద్యార్థులకు సరిపడా పాఠ్య పుస్తకాలు అందజేయలేదని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. ఇప ్పటి వరకు 70-80 శాతం వరకు మాత్రమే పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు అందజేశారన్నారు. పలు సబ్జెక్టులకు సంబంధించి పుస్తకాలు సరఫరా కాకపోవడంతో విద్యలో వెనకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సరిపడా పాఠ్య పుస్తకాలను సరఫరా చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఇప్పటికే ఎఫ్ఎ - 1 పరీక్షలు పూర్తి అయ్యాయని, ఎఫ్-2 పరీక్షలు కూడా సమీపిస్తున్నాయన్నారు. సీసీఈ మెథడ్‌లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు తప్పనిసరి అని పేర్కొన్నారు. వెంటనే సరిపడా పాఠ్య పుస్తకాలు అందజేసి విద్యార్థులు నష్టపోకుండా చూడాలని కిషోర్ కోరారు.

# 9వ వార్డులో మొక్కలు పంపిణీ

**నాగార్జునసాగర్ ఆగస్టు 24, ప్రభాతవార్త:** నందికొండ మున్సిపాలిటీలోని 9వ వార్డులో గురువారము మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నందికొండ మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ ఇర్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. కాలనీలో ప్రజలకు పూల మొక్కలు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు.



## దివ్యాంగుల మధ్యన కంచర్ల పుట్టిన రోజు వేడుకలు

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 24 (ప్రభాతవార్త*



నేడు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం పలువురు దివ్యాంగులు ఎమ్మెల్యేను కలిసి కేక్ కట్ చేసి తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర ్భంగా అక్కడికి విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కందుల లక్ష్మయ్య, భోనగిరి దేవేందర్, సంధినేని జనార్ధన్‌రావు, వట్టిపల్లి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, తగుళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓలు పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి

### మండల తహశీల్దార్ డొంకెన స్వప్న

*కట్టంగూర్, ఆగస్టు 24 (ప్రభాతవార్త*



త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఎల్ఓలు తమకు కేటాయించిన పోలింగ్ కే ంద్రాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల తహశీల్దార్ డొంకెన స్వప్న సూచించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ సిబ్బందికి, బిఎల్ఓలకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో తహశీల్దార్ మాట్లాడారు.ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఈనెల 26,27వతేదీలతోపాటు సెప్టెంబర్ 2,3 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ఓటు నమోదుపై ప్రత్యేక క్యాంపెయిన్ కార్యక్రమం ఉన్నందున సంబంధితులంతా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో నాయబ్ తహశీల్దార్ జె.సుకనయ్య, మండల గిర్దవార్ సిరిగిరి కుమార్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికి పౌష్టికాహారం అందేలా చూడాలి

*ఆసిఫాబాద్ రూరల్, (ప్రభాతవార్త :*



అంగన్‌వాడీ ద్వారా ప్రతీ ఒక్కరికి పౌష్టికాహారం అందేలా చూడాలని ఎంపిపి మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆసిఫాబాద్ మండలంలోని వర్పు నంబాల అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు, గర్భిణి స్త్రీలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎక్కడైనా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా లేనట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. అనంతరం గ్రామంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిచ తలపెట్టిన పీరీల షెడ్డుకు భూమిపూజ చేశారు.

**పశు వైద్య శిబిరం**

మండలంలోని వర్పు నంబాల, రౌటసంకెపల్లి, బొందగూడ ప్రాంతాల్లో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ఎంపీపీ మల్లికార్జున్ గురువారం ప్రారంభించారు. పశువులకు అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సకాలంలో వేయించారని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విమల కిష్టయ్య , వైద్యాధికారి మురళీ కృష్ణ నాయకులు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బోనాలను రాష్ట్ర పండుగగా గుర్తించిన ఘనత కెసిఆర్‌దే



### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కట్టంగూర్, ఆగస్టు 24 (ప్రభాతవార్త*

బోనాలను రాష్ట్ర పండుగగా గుర్తించిన ఘనత సీఎం కెసిఆర్ గారికే దక్కుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం కట్టంగూర్ పట్టణంలో జరిగిన ముత్యాలమ్మ బోనాల పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ముత్యాలమ్మ పండుగ నిర్వహించడం అనాదిగా వస్తుందని, ముత్యాలమ్మ తల్లిని దర్శించుకోవడంతో ప్రజల ఆయురారోగ్యాలు పాడి, పంటలు కలుగుతాయని ప్రజల గట్టి విశ్వాసమన్నారు. తెలంగాణ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన తర్వాత పండుగల్లో భాగస్వామ్యం అయి ప్రజల నమ్మకాలకు విశ్వాసాలకు అండగా ఉంటుందన్నారు. ముత్యాలమ్మ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. ప్రజలు ముత్యాలమ్మ పండుగ ను ఆనందోత్స వాలతో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు,బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, అంతటి శ్రీను, అంతటి సతీష్, పోగుల అంజయ్య పొడిచేటి సైదులు, అంతటి నగేష్, పోగుల సాయికుమార్, గోగు బాలసైదులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలకు ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

*కట్టంగూర్, ఆగస్టు 24 (ప్రభాతవార్త*

మండలంలోని మల్లారం, బొల్లేపల్లిలో గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పలువురికి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మల్లారంనకు చెందిన అబ్బగోని కృష్ణయ్యగౌడ్ ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర ్శించి రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా బొల్లేపల్లిలో ఇటీవల మృతిచెందిన పుట్ట ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి రూ.15వేల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబానికి అందజేశారు. గురువారం బొల్లేపల్లికి చెందిన గాదగోని శంకరయ్య మృతిచెందడంతో ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



ఎమ్మెల్యే చిరుమర్తి వెంట ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, మల్లారం సర్పంచి దాసరి సంజయ్,బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, మాజీ ఎంపిటిసి ఊట్కూరి శంకర్ పాల్గొన్నారు.

## దేవరకొండ కాంగ్రెస్‌పార్టీ టికెట్ కోసం ధరఖాస్తు చేసుకున్న బిల్యానాయక్

*దేవరకొండ,24ఆగష్టు,(ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ టికెట్‌కోసం టిపిసిసి సభ్యులు దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతావత్ బిల్యానాయక్ గురువారం గాంధీభవన్‌లో టిపిసిసికి ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ప్రజలకు సేవ చేసేందుకూనూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికోసం కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని,ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని దుయ్యబట్టారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి టికెట్‌కోసం ధరకాస్తు చేసుకున్నట్లు తెలిపారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తనకు టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జగన్‌లాల్ నాయక్, అఖిలభారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్,టిపిసిసి సభ్యులు వారకొండ వెంకటేష్, కుమార్‌నాయక్; జైపాల్ నాయక్,తదితరులు ఉన్నారు.

## ఝరి(బి) గ్రామంలో అన్నబావుసాఠే జయంతి

*ముథోల్, (ప్రభాతవార్త :*



తానూర్ మండలంలోని ఝరి(బి) గ్రామంలో అన్నబావుసాఠే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ సాగరబాయి రాజన్న పాల్గొని అన్నబావు సాఠే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నబావుసాఠే తాలూకా కమిటి అధ్యక్షులు ఉత్తం బాలేరావు, గ్రామసర్పంచ్ మేకల రమా, కాశీనాథ్‌తో కలిసి జెండాను ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ సాగరబాయి రాజన్న, ఉత్తంబాలేరావు మాట్లాడుతూ అన్నబావు సాఠే బడుగు, బలహీనవర్గాల కోసం పోరాడారని అన్నారు. కారఖ్మికులు, కర్షకుల కోసం అనేక రచనలు చేశారని అన్నారు. తన రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేశారని అన్నారు. ప్రతీ ఒక్కరు వారి అడుగు జాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాంద్‌పాషా, కోఆప్షన్ మెంబర్ గోవిందరావు పటేల్, సర్పంచ్‌లు బాలాజీ, రోహిదాస్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు పెంటవార్ దశరథ్, గాడేకర్ రమేష్, ఎఎంసి డైరెక్టర్ బిలింకర్ గంగాధర్, మేకల దేవదాస్, పిఏసిఎస్ కుంటాల డైరెక్టర్ లింబకె గజ్జారాం, మాజీ సర్పంచ్ బాబన్న, జంగిల్వాడ్ రాందాస్, గంగన్న, నాగన్న, ఆనందిత ఫౌండేషన్ చైర్మెన్ వాడేకర్ లక్ష్మణ్, పూజారి లక్ష్మణ్, సంజీవ్, సినిమా డైరెక్టర్ శంకర్, మంత్రి ఆనంద్‌రావు, రిటైర్ ఆర్మీ అమృత్, అనిల్, గోడపూర్ గణపతి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటి అధ్యక్షులు గైక్వాడ్ అవినాష్, గ్రామ ఉపాధ్యక్షులు గైక్వాడ్ కేశవ్, గ్రామంలోని మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నల్లగొండ అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరి మద్దతు తనకుంటుంది

<u>నల్లగొండ అర్బన్, ఆగస్టు 24 ప్రభాతవార్త</u>

బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి ప్రకటించిన నాటి నుండి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి పలు ప్రజా సంఘాలు, యాజమాన్యాలు, మేధావులు, యువకులు తమ మద్దతును తెలియజేస్తున్నారు. గత మూడు రోజుల నుండి కంచర్ల భూపాల్‌రెడ్డి నివాసం కోలాహలంగా మారింది. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం తరపున పలువురు కరస్పాండెంట్లు వచ్చి తమ మద్దతు తెలియజేశారు. గురువారం పలు గ్రామాలు, వార్డుల నుండి వందల సంఖ్యలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. 9వ వార్డు నుండి జిట్టా నగేష్, కూతటి రాములు ఆధ్వర్యంలో వెంకటరమణ కాలనీ నుండి 50 కుటుంబాలు, జంగాల కాలనీ హనుమంతు పర్వతం ఆధ్వర్యంలో 25 కుటుంబాలు, నడ్డివారి గూడెం వింజమూరు నరసింహ, మొండికత్తి అశోక్ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు మొత్తం 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా




చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో నల్లగొండ మార్పుకు సంబంధి ంచి ప్రధానంగా చెప్పామని, ప్రజలు ఏ మార్పు ఆశించి తనను గెలిపించారో కెసిఆర్ ఆశీర్వాదంతో ఆ మార్పును చేసి చూపిస్తున్నామన్నారు. అన్న మాట ప్రకారం నల్లగొండను దత్తత తీసుకున్న కెసిఆర్ నల్లగొండను నలువైపులా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. రూ. 1200 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా నడుస్తున్నాయన్నారు. ఇప్పటికే 25 శాతం పనులు పూర్తి అయ్యాయని, నల్లగొండ పట్టణం భవిష్యత్ తరాలకు అనుగుణంగా ఏనో ్న మార్పులు చేర్పులు చేయాల్సి ఉందని ఎన్నో మౌళిక వసతులు కల్పించాల్సి ఉంద న్నారు. కెసిఆర్ నాయకత ్వంలోనే ఆది సాధ్యమవుతుందన్నారు. అది అర్థం చేసుకున్న చైతన్యవంతులైన నల్లగొండ ప్రజలు తమకు మద్దతు తెలియజేస్తున్నారన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారందరికీ సా ్వగతం పలుకుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్ధన్‌రావు, కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, వజ్జె శ్రీనివాస్, రాంరెడ్డి, మల్లయ్య, అలుగుబెల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి నాయకుల పల్లె నిద్ర

<u>నల్లగొండ అర్బన్, ఆగస్టు 24 ప్రభాతవార్త</u>



పట్టణ పరిధిలోని 14వ వార్డులో బుధవారం రాత్రి బిజెపి నాయకులు పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. పల్లెనిద్ర అనంతరం గురువారం ఉదయం వార్డులో బిజెపి నాయకులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి విస్తృతంగా పృటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పని చేయాలని, మేరా బూత్ సబ్‌సే మజ్బూద్ నినాదంతో మన బూత్‌లో ఉన్న అధ్యక్షులను కార్యకర్తలను కలుపుకుని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యకర్తలకు ఎలాంటి సాధక బాదకాలు ఉన్నా ఆదుకునేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత జిల్లా సెల్ కన్వీనర్ తిరందాసు కనకయ్య, రాపోలు విద్యాసాగర్, కటకం శ్రీధర్, బద్దం నగేష్, రాపోలు భాస్కర్, శ్రీరాముల రాజు, లింగంపల్లి వీరేష్, రాపోలు రమేష్, లింగంపల్లి గణేష్, జెల్ల నాగేష్, దాసరి శాంతిసాగర్, రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎఎన్ఎం నోటిఫికేషన్ కాపీలను దగ్ధం చేసిన ఎఐటియుసి నాయకులు

<u>నల్లగొండ అర్బన్, ఆగస్టు 24 ప్రభాతవార్త</u>

గత తొమ్మిది రోజులుగా చేస్తున్న సెకండ్ ఎఎన్ఎంలు సమ్మెను ప్రభుత్వం వెంటనే విరమింపజేసేందుకు సమస్యను పరిష్కరించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న సెకండ్ ఎఎన్ఎంల నిరవధిక సమ్మె తొమ్మిదవ రోజు నోటిఫికేషన్ కాపీలను దగ్ధం చేశారు. ఈ స ందర్భ ంగా దేవేందర్‌రెడ్డి మాట్లా డుతూ గత 16 సంవత్సరాలుగా సెకండ్ ఎఎన్ఎంలు నిర్విరామంగా ఆరోగ్యవంతమైన సమాజం కోసం పనిచేస్తున్నారని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు చెప్పినా ప్రభుత్వ ం పట్టించుకోడం లేదని ఆరోపించారు. తెలంగాణ వస్తే కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేస్తామన్న ప్రభుత్వం గత 16 సంవత ్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న సెకండ్ ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం



పనిచేస్తున్న సెకండ్ ఎఎన్ఎంలందరినీ భేషరతుగా రెగ్యులర్ చేయాలని, నోటి ఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఎఎన్ఎంల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రత్నకుమారి, నర్సమ్మ, నాగ మణి, వసంత, సుశీల, గీతరాణి, అరుణ, మాధురి, భూదేవి, అండాలు, సరళ, శకుంతల, ఇందిర, సుచిత్ర, రేణుక, సరిత, గాయత్రి, సత్యమ్మ, పార్వతి, సాలమ్మ, గీత, నీలవేణి, జ్యోతి, శారద, పుష్ప, విజయలక్ష్మి, రజిత, రెహనా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మేరు సంఘం మండల కమిటీ ఎన్నిక

<u>చింతపల్లి,24ఆగష్టు,ప్రభాతవార్త:</u>



మేరుకులస్తులు వారి అభ్యున్నతికి చింతపల్లి మండల కేంద్రంలో ఆ సంఘం నేతలు గురువారం సమావేశం నిర్వహించి చర్చలు జరిపారు. నూతనంగా మండల కమిటిని మాజి మండల అధ్యక్షుడు పానుగంటి రాము ఆధ్వర్యంలో ప్రకటించారు. చింతపల్లి మండల అధ్యక్షులుగా వెన్నం శేఖర్, గౌరవాధ్యక్ష లుగా రేణిగుంట్ల వెంకటయ్య ఉపాధ్యక్షులు మునగాల భూపాల్, ఉప్పు కోటేష్, మునుగాల అశోక్, రాపర్తి సతీష్, ప్రధాన కార్య దర్శిగా చాత రాజేష్, కార్యదర్శులుగా బొడ్డు పరమేష్, తాళ్లపల్లి చంద్రశేఖర్, రేణికుంట్ల ప్రమోద్‌కుమార్, కొక్కు వెంకన్న, కొక్కు స్వామి, నిర్వాహక కార్యదర్శులు కొక్కు శివ, మునగాల ప్రవీణ్ కుమార్,మునగాల సాయిరాం, మంతాపురం నాగార్జున, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.అందరూ కలిసి కట్టుగా సంఘం అభవృద్ధికి తోడ్పడాలని నూతన చింతపల్లి అధ్యక్షుడు వెన్నం శేఖర్ అన్నారు.

# కట్టంగూర్‌లో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ

<u>కట్టంగూర్, ఆగస్టు 24 ప్రభాతవార్త</u>

కట్టంగూర్ మండలకేంద్రంలో ముత్యాలమ్మ,మారెమ్మ,మైసమ్మతల్లికి సామూహిక బోనాల ఊరేగింపును భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈసంద ర్భంగా పట్టణంలోని అన్నివాడల నుంచి పెద్ద ఎత్తున మహిళలు బోనాలతో ఊరేగింపు ప్రారంభించి కోటమైసమ్మ వద్దకు చేరాయి. ఈ ఊరేగింపులో శివసత్తుల నృత్యాలు, పోతరాజు విన్యాసాలు, డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కోటమైసమ నుంచి బోనాలు కురుమర్తి, కలిమెర రోడ్డులోని ముత్యాలమ్మ దేవాలయాలకు బయలుదేరాయి. అమ్మవారికి ప్రజలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పుల దరువులు, శివసత్తుల పూనకాలు, ఆటపాటలతో కోలాహలంగా మారింది. నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సి ంహగౌడ్, కా ంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వేదాసు శ్రీధర్, చెరుకు యాదగిరి, ముక్కాముల శేఖర్‌లపాటు పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు,ముత్యాలమ్మను దర్శించు కొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలకు జరుగకుండా కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ డి.రాజు, ఎస్ఐ సత్యనారాయణలతోపాటు పోలీస్‌సిబ్బంది గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య గౌడ్, యర్కల అంజయ్యగౌడ్, అంతటి శ్రీను,యర్కల లక్ష్మీ నారాయణ, నర్సింగ్ దుర్గయ్య, నర్సింగ్ నర్సింహ, యర్కల నాగరాజు,

ఫోటో..01 కెటిఆర్ 01 జెపిజి: బోనాల పండుగ దృశ్యం.



# ఆలయ నిర్మాణం కొరకు తన వంతు ఆర్థిక సహాయం

<u>గుర్రంపోడ్, ఆగస్టు 24, ప్రభాతవార్త:</u>



నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడ్ మండలం వద్దిరెడ్డిగూడెంలో నిర్మిస్తున్న రామాలయంను నాగార్జునసాగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కంకణాల నివేదిత రెడ్డి ఆలయ కమిటి సభ్యులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రూ. లక్ష ఆలయం నిర్మాణానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్ణాటక స్టేట్ సెక్రటరీ ఎమ్మెల్సీ నవీన్ జి, చల్లమాల వెంకట్‌రెడ్డి, గుర్రంపోడ్ మండల అధ్యక్షులు మామిడి వినోద్, మేకల నాగిరెడ్డి, వద్దిరెడ్డి యాదగిరిరెడ్డి, మేకల కోటిరెడ్డి, వద్దిరెడ్డి చంద్రరెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

<u>చింతపల్లి,24ఆగష్టు,ప్రభాతవార్త:</u>

చింపల్లి మండలంలో కొంత మంది ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రొసీడింగ్స్ ప్రకారం కాకుండా తమకు ఇష్టంవచ్చిన పాఠశాలలో పని చేస్తున్నారని ,ఇది సహజ న్యాయ సూత్రాలకు విర్దుదమని,ఇట్టి విషయాలపై సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుని పేద పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలని టిపియుఎస్ మండల అధ్యక్షుడు సోనగంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు.విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టిపియుఎస్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు.మండలంలోని గడియ గౌరారం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు



డి.ప్రేమలత అనధికారికండా గైర్హాజరు కావడమే కాకుండా విధులపట్ల నిర్లక్ష్యం వహించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.జులై12ను తీసిన వర్క్అడ్జెస్ట్‌మెంట్ ప్రొసీడింగ్స్ ప్రకారం రిపోర్టు చేయని హెడ్మాస్టర్ల నెల జీతం నిలుపుదల చేయడం జరిగిందని ,ఈ నేపథ్యంలో కొంతమంది ఉపాధ్యాయులకు డిఈవో మెమోలు ఇచ్చారని ,ఎటువంటి ప్రొసీడింగ్స్ కాని, ఓరల్ ఆర్డర్ కాని లేని ప్రేమలతకు జులై నెల జీతం ఇచ్చారని ఆరోపించారు. మండలంలో మరికొందమంది ఉపాధ్యాయులు తమకు ఇష్టం వచ్చి పాఠశాలలో పనిచేస్తున్నారని దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు.

# వైశ్యులకు రాజకీయ వాటా దక్కే వరకు పోరాటం

**వైశ్య వికాస వేదిక చైర్మెన్**

**కాచం సత్యనారాయణ**

నార్కట్‌పల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త)

జనాభా దామాషా ప్రకారం వైశ్యులకు రాజకీయ వాటా దక్కే వరకు సమిష్టి పోరాటాలకు వైశ్యులు సిద్ధం కావాలని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపకుడు కాచం సత్యనారాయణ పిలుపు నిచ్చారు. గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వాసవి భవన్‌లో ఏర్పాటు చేసిన వైశ్యుల ఆత్మగౌరవం, హక్కుల సాధన చర్చా గోష్టికి హాజరై మాట్లాడారు.అనంతరం వైశ్యగర్జన కరపత్రాన్ని ఆవిష్కరించి ఆవిష్కరించారు. ఆర్యవైశ్య కార్పోరేషన్ కమిషన్ ఏర్పాటుతో పాటు మరో డిమాండ్ల సాధన కోసం అక్టోబర్1న హైదరాబాదులో నిర్వహించనున్న వైశ్య గర్జన బహిరంగ సభను ఆర్యవైశ్యులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలోని



అన్ని వర్గాల ప్రజలకు హక్కులు, సంక్షేమ పథ కాలు దక్కుతున్నా ఆర్యవైశ్యులు మాత్రం నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆత్మగౌరవ పతాకగా ఉండాల్సిన వైశ్యులు నేడు ఆత్మాభిమానం చంపుకుని బతకాల్సిన దుస్థితి పట్టిందన్నారు.వైశ్యుల సామాజిక భద్రత నేడు కొరవడిందని, దాడులు జరుగుతున్నా సంఘటిత లోపం కారణంగానే జరుగు తున్నాయని అన్నారు.వైశ్యుల్లో చైతన్యాన్ని నింపి రాజ్యాధికారం దిశగా క్రియాశీలతను పెంపొందిం చేలా నిర్వహించే వైశ్య గర్జనను విజయవంతం చేయాలని ఈ బాధ్యత ప్రతీ ఆర్యవైశ్యుని బాధ్యత అని అన్నారు. కార్య క్రమంలో ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వ్యవస్థాపక అధ్య క్షుడు ప్రేమ్ గాంధీ, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి దైవాధీనం, కొత్త రవి, బుక్కా ఈశ్వరయ్య, పాల్వాయి భాస్కర్‌రావు, సరాబు శ్రీనివాస్, దేవరశెట్టి నారాయణ, బాశెట్టి శ్రీనివాస్, పసునూరి చంద్రశేఖర్, కర్నాటి రమాదేవి, దోసపాటి విష్ణు, కోటయ్య, దాచేపల్లి రంగయ్య, రంగ శేఖర్, పసునూరి పాండు రంగయ్య, శ్రీనివాస్, మీలా సోమయ్య, కందగట్ల శ్రీనివాస్, బిజ్జాల గోవర్ధన్, బండారు రమేశ్, నల్గొండ నాగరాజు, పల్లెర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## గర్భిణీ స్త్రీలు హెల్త్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

నకిరేకల్,ఆగస్టు 24 (ప్రభాతవార్త :



గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న హెల్త్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని చందుపట్ల ఎంపిటిసి ఇమడపాక లక్ష్మీ వెంకన్న అన్నారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్-3లో గురువారం గర్భిణీ స్త్రీలకు హెల్త్ కిట్లను పంపిణి చేసి మాట్లాడారు. అంగన్‌వాడి సెంటర్‌లలో ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు పోషకాహార లోపం లేకుండా వారికి కావాల్సిన ఆహారం, మందులను అందించడంతో పాటు చిన్న పిల్లలకు ప్రతి నెల వ్యాక్సిన్‌ను అందిస్తూ వారి ఎదుగులకు కావాల్సిన ఆహారాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ హెల్త్ సెంటర్ డాక్టర్ కావ్య, ఏఎన్ఎం విజయలక్ష్మి, వాణిశ్రీ, అంగన్‌వాడి టీచర్లు మామిళ్ళ నాగమణి, ఆశాలు సబితా, ఇందిర, లలిత తదితరులు ఉన్నారు.

## మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి

చిట్యాల రూరల్, ఆగస్టు 24 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా కేబినెట్ మంత్రిగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ మహేందర్‌రెడ్డి చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన యూత్ నాయకులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త)



నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ బిఆర్ఎస్ అభ్యర్థిగా చిరుమర్తి లింగయ్య పేరును గులాబీబాస్ కేసీఆర్ ప్రకటించడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు మండల పార్టీ యూత్ అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాలు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల యూత్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిరేకల్ వంద పడకల ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల నిర్మాణ పనుల పరిశీలన

నకిరేకల్,ఆగస్టు 24 (ప్రభాతవార్త :




నకిరేకల్‌లోని వంద పడకల ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల నిర్మాణ పనులను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. సాధ్యమైనంత త్వరలో నూతన భవనంలో వైద్య సేవలు ప్రారంభించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామన్నారు.

## ఎక్కువ మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**దివ్యాంగులకు పెరిగి పెన్షన్ మంజూరు పత్రాలు అందజేత**

**ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

దేవరకొండ,24ఆగస్టు,(ప్రభాతవార్త:



దేశంలో అత్యధికమందికి ఎక్కువ మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో దివ్యాంగులకు పెరిగి పెన్షన్ మంజూరు పత్రాలు ఆయన అందజేశారు.అనంతరం మాట్లాడుతూ దివ్యాంగులకు ఫించన్లు 3వేల 16రూపాయలనుండి 4వేల 16రూపాయలకు వరకు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 4381మంది వికలాంగులకు నెలకు 1కోటి 75లక్షల 94వేల రూపాయలు కేటాయిస్తున్నట్లు వివరించారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి మారుమపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్‌గౌడ్,గోరేటి పుల్లమ్మ, కుంభం శ్రీనివాస్‌గౌడ్, ముక్కమల బాలయ్య, తూమ్ నాగార్జున రెడ్డి, రాజినేని వెంకటేశ్వర్‌రావు, టివిఎన్‌రెడ్డి, పేర్వాల జంగారెడ్డి,ఏర్పుల గోవిందు యాదవ్‌బాన్సీలాల్, ఆరెకంటి రాములు, నరసింహ,జయప్రకాష్ నారాయణ, చిత్రం ప్రదీప్, రంగారెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ, ఎంపిడివోలు ఆర్కె శర్మ,ఝాన్సిలక్ష్మి, మండల సమాఖ్య ఏపిఎంలు భూపపాక చంద్రశేఖర్, వడ్లమల్ల యాదయ్య, వివోఏ ముదిగొండ రామదాసు,తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమం

గుర్రంపోడ్, ఆగస్టు 24, (ప్రభాతవార్త:



పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని జెడ్పిహెచ్ఎస్ కొప్పోల్ ప్రధానోపాధ్యాయులు మొదటి సభ్యత్వంతో ప్రారంభించడం జరిగింది. తదనాంతరము ఉపాధ్యాయుల నుండి 95శాతం సభ్యత్వం తీసుకోవడం జరిగింది. తరువాత తెలంగాణ మోడల్ స్కూల్ నుండి 100శాతం సభ్యత్వం నమోదును చేయించడం జరిగింది. ముఖ్యంగా మహిళా టీచర్ల నుండి అద్భుతమైన స్పందన కనిపించింది. నేటి పిఆర్‌టియు తెలంగాణ నల్లగొండ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి,కోర్‌కమిటి వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకటయ్య, చనగాని యాదగిరి గౌడ్, గుర్రంపోడ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేశబోయిన గోపాల్, పొదిల యాదగిరి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్, కొప్పోలు ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు వివిధ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బత్తిని గౌడ్, శరత్, గోవర్ధన్‌రెడ్డి, నారాయణ, కొండ శంకర్, వెంకట్ గౌడ్, లింగయ్య, ముఖ్యంగా రాష్ట్ర సంఘం ముఖ్య సలహాదారులు కొప్పు అంజన్న, ఇమ్మడి పరమేష్, మరియు రాష్ట్ర జిల్లా బాధ్యులు ఉన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్ధులను గెలిపించాలి - రేగట్టె

నార్కట్‌పల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త)



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అభ్యర్ధులను గెలిపించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి అన్నారు.సిట్టింగ్ అభ్యర్ధులకు బిఆర్ఎస్ అభ్యర్ధులుగా ప్రకటించడానికి కషి చేసిన రాష్ట్ర విద్యుత్‌శాఖామాత్యులు జి.జగదీష్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు.ముఖ్యమంత్రి ముందుచూపుతో చేపట్టిన సంక్షేమ పథకాలు అమలుకావాలంటే బిఆర్ఎస్ గెలుపు ముఖ్యమని అన్నారు.బిఆర్ఎస్ అభ్యర్ధుల గెలుపుకోసం ప్రతికార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు.

# హరితహారం కింద నిర్ధారించిన మొక్కల లక్ష్యం పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్





**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు సందర్భంగా ఆగస్టు 26న రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జిల్లాలకు కెటాయించిన 8లక్షలు మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, ఫారెస్ట్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలో నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. అదేవిధంగా హరితహారం కింద నిర్ధారించిన మొక్కల లక్ష్యం పూర్తి చేయాలన్నారు. దశాబ్ది సంపద వనాల ఏర్పాట్లు ముమ్మరం చేయాలని అధికారులకు తెలిపారు. మొక్కలు నాటడానికి అటవీ, ఇరిగేషన్ భూములను వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా రహదారుల వెంట విరివిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటిన ప్రదేశంలో బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. కనగల్, నాంపల్లి, మునుగోడు మండలాల హరితహారంలో వెనుకబడి ఉన్నాయని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. గృహలక్ష్మి దరఖాస్తులను ఎంపిడివోలు మున్సిపల్ కమీషనర్లు, తహాశీల్దార్ల వద్ద నుండి వెరిఫికేషన్ పూర్వయిన వివరాలు తీసుకొని డాటా ఎంట్రి చేయాలని ఆయన ఆదేశించారు. అర్హులైన వారి గృహలక్ష్మి దరఖాస్తులను ఎక్కడ పెండింగ్‌లో ఉంచరాదన్నారు. ఈవిషయంలో తహాశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఏదైనా సమస్యఉంటే తన దృష్టికి తేవాలన్నారు. గ్రామ పంచాయతీ భవనాలు, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాల పనులు పురోగతి వివరాలను గ్రామపంచాయతీ వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి, డిఆర్‌డిఓ అధనపు పిడి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# తెరుచుకోని బసంతాపుర బడి

**- మూడు గంటలకే తిరుగు ప్రయాణం పడుతున్న పలు పాఠశాల ఉపాధ్యాయులు**




**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలంలోని ప్రాథమిక పాఠశాలల పరిస్థితి రోజురోజుకు అధ్వానంగా మారుతుంది. గురువారం పలు గ్రామాల విద్యార్ధులు, తల్లిదండ్రులు డీఈఓకు తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. ఈనెల 15వ తేదీ నుండి బసంతపురం పాఠశాల తెరుచుకోవడం లేదని, ఉపాధ్యాయులు ఎవరు రాకపోవడంతో ఉన్న కొద్దిమంది కూడా దిక్కుతోచని స్థితిలో ఉన్నారని చెప్పారు. తమ బాధను సోషల్ మీడియా ద్వారా ఉన్నతాధికారులకు తెలిపిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇక రాజాపేట మండలం సింగారం గ్రామం నుండి ప్రత్యేక వ్యానులో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సాయంత్రం మూడు గంటలకే తిరిగి వెళ్లిపోతున్నారు. సింగారంతోపాటు జాల, పాముకుంట, రాజాపేట గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు మూడు గంటల నుండి తిరుగు ప్రయాణం కోసం సిద్ధమైపోతున్నారు. ఆలస్యంగా రావడం ముందుగా వెళ్లడం దీనికి అలవాటైపోయిందని పిల్లల తల్లిదండ్రులు డీఈఓకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఎలాంటి మార్పు లేదని వారు ఆరోపిస్తున్నారు. రాజాపేట మండలంఓలని పలు గ్రామాలలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు అధికంగా హైదరాబాదు నుండి ప్రత్యేక వాహనంలో వచ్చి పోతూ సమయపాలన పాటించకుండా విద్యాబోదన సరిగా చేయకుండా కనీస శ్రద్ధ చూపకుండా విధులు నిర్వర్తిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై డిఈఓకు ఫిర్యాదు చేసిన స్పందన లేదన్నారు. ఇక రాజాపేటలోని మాంటిస్సోరి స్కూల్ పరిస్థితి మరి అధ్వానంగా తయారైందని, కేవలం డబ్బుల కోసమే పాఠశాలను కొనసాగిస్తూ నిబంధనలను తుంగలో తొక్కి యాజమాన్యం వ్యాపార సంస్థగా కొనసాగిస్తున్నారని, ఈ విషయంపై గత ఏడాది నుండి ఫిర్యాదులు చేసిన స్పందన కరువైందని డీఈఓ తీరుపై మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మొదటగా డీఈఓ తీరుపై స్పందించి, రాజాపేట మండలంలోని పాఠశాలల పరిస్థితిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆదర్శంలో సౌకర్యాల లేమి..?

**- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పూర్తికాని వంట గది - ఆరుబయటే వంటలు**
**- మూలకు పడిన నీటి శుద్ధి కేంద్రం - తాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**
**- శుభ్రపర్చని మరుగుదొడ్లు - దుర్గంధ వాసనతో విద్యార్థుల అవస్థలు**





**పెన్‌పహాడ్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో మౌళిక వసతులు కరువై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం. 2013లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆదర్శ పాఠశాలల వ్యవస్థను నెలకొల్పి విద్యార్థులకు ఉత్తమ భోదన అందించేందుకు మోడల్ స్కూల్‌గా నామకరణ చేసి 6వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ వరకు విద్యానభ్యసించే విద్యార్థులకు ఐదెకరాల్లో విశాలమైన వన్ ప్లస్ భవనంతో పాటు హాస్టల్ వసతి భవనాన్ని కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేసి గత పది సంవత్సరాలుగా ఆంగ్ల మీడియంలో తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులతో విద్యనందిస్తున్నారు. కానీ గత రెండు సంవత్సరాలుగా ఆదర్శ పాఠశాలలో ఎటువంటి మౌళిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గత కొద్ది రోజుల క్రితం పాఠశాలకు వంట గది మంజూరైనప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమో...కాం ట్రాక్టర్ వైఫల్యమో తెలియదు కానీ ఈ వంట గది నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడం జరిగింది. దీంతో వంట చేసే సిబ్బంది ఆరుబయటే వంటలు చేస్తున్నారు. దీంతో పాటు పాఠశాలలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రం మరమ్మత్తులకు గురి కావడంతో విద్యార్థులు తాగడానికి మంచి నీరు లేక అనేక అవస్థలకు గురవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు పాఠశాలలోని మరుగుదొడ్లను శుభ్రపర్చకపోవడంతో దుర్గంధ వాసతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు వెల్లడించారు. ఇటీవలి కాలంలో సిఆర్‌పిఎఫ్ మండల కమిటీ బృందం పాఠశాలను సందర్శించిన కమిటీ బృందం పాఠశాలలో మౌళిక వసతులు కరువయ్యాయని, వంట గది నిర్మాణం పూర్తి కాకపోవడంతో వంటలు చెట్ల కిందే ఆరుబయట వండుతున్నారన్నారు. వంటలు రుచికర ంగా లేకపోవడంతో పాటు మెను పాటించక పోవడంతో,



మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మత్తులకు గురై మూలన పడడంతో విద్యార్థులు పడుతున్న భాదలను వారి ద్వారానే తెలుసుకున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మౌళిక వసతులు కల్పించకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసనలు, ఉద్యమాలు నిర్వహిస్తామని సిఆర్‌పిఎఫ్ మండల కన్వీనర్ వరకాల అంజయ్య తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థులకు పాఠశాలలో మౌళిక వసతులు కల్పి ంచి విదా ్యర్థుల భవిష్యత్‌కు తోడా ్పడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# చంద్రయాన్ -3 విజయవంతం పట్ల హర్షం

**- సంబురాలు జరుపుకున్న ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమ ఉద్యోగులు, కార్మికులు**

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతం కావడంతో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమ ఉద్యోగులు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. చంద్రయాన్-3 తయారీలో ప్రిమీయర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ ఉద్యోగుల కృషి ఉందని సంస్థ డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ దుర్గాప్రసాద్ తెలిపారు. శ్రీహరి కోటలో గవర్నమెంట్ ఓన్డ్ కంపెనీ అపరేటేడ్ క్రింద విధులులో నిర్వహిస్తున్న ప్రీమియర్ సంస్థ ఉద్యోగులు 400మంది చంద్రయాన్-3 మిషన్‌లో రాకెట్ పైకి వెళ్లడానికి ఉపయోగించిన సాలీడ్ ప్రోపలెంట్ బూస్టర్లను తమ సంస్థ ఉద్యోగులు తయారు చేసారని తెలిపారు. ఇస్రో తమకు అప్పగించిన బాధ్యతల మేరకు తమ సంస్థ ఉద్యోగులను సూళ్లూరుపేటలో రిక్యూట్మెంట్ చేసి వారిని శ్రీహరి కోటలో చేర్చమన్నారు...చంద్రయాన్-3 విజయవంతం కావడంలో తమ సంస్థ ఉద్యోగుల పాత్ర ఉండటం గర్వకారణంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఇస్రో నుండి వచ్చిన రిక్వైర్మెంట్ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కాటే పల్లి గ్రామంలో ఉన్న ప్రీమియర్ కంపెనీ-2 లో పీఎస్ఎల్వి బూస్టర్స్ తయారు చేస్తున్నామని సంస్థ యాజమాన్యం తెలిపింది. తమపై నమ్మకం ఉంచి తమ సంస్థ సేవలు వినియోగించుకున్న ఇస్రో సంస్థ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇస్రో సంస్థకు సేవలు అందించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. పెద్ద కందుకురు గ్రామస్తులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




# సంపద వనాలలో మొక్కలు నాటి: జడ్పీ సీఈవో

**పెన్‌పహాడ్, ఆగస్టు 24 ప్రభాతవార్త :** సంపద వనాలలో గుంతలు తీసి మొక్కలు నాటాలని జడ్పీ సీఈవో, నియోజకవర్గ ప్రత్యేక అధికారి సురేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని దోసపహాడ్, నాగులపహాడ్ గ్రామపంచాయితీలలో సంపద వనాల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆయన అన్నారు. సంపద స్థలాల చుట్టూ ఫెన్సింగ్, గేట్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. గ్రామపంచాయితీలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎండిపివో బాణాల శ్రీనివాస్, ఎంపీవో నరేష్, ఎన్ఎస్‌పి ఏఈ పాండునాయక్, ఏపీవో రవి, ఈసీ ఏకస్వామి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప ంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఆశయం కోసమే పని చేస్తున్న ఆశీర్వదించండి

ప్రభుత్వ పథకాలు ప్రతి పల్లెకు ప్రతి గడపకు అందజేశా

ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి అపూర్వ స్వాగతం



నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 24 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ఆశయంగా పని చేస్తున్నందున ఆశీర్వదించాలని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగాప్రకటించిన అనంతరం మొదటిసారిగా ఆయన నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు గురువారం నియోజకవర్గ సరిహద్దు మండలంలోని చిల్లేపల్లి వద్ద అపూర్వ స్వాగతం పలకగా మూసినదిలో గంగమ్మ తల్లి కి ప్రతే ్యక పూజలు చేసి మోటార్ సైకిల్ ర్యాలీతో వచ్చి స్థానిక ప్రధాన కూడలి వద్ద మాట్లాడుతూ చేసిన అభివృద్ధి పనులను మాటల్లో చెప్పలేకపోతున్నానని, ఈ అభివృద్ధి పనులు చూసి ప్రతిపక్షాలకు మాటలు రావడం లేదనిపేర్కొన్నారు. తాము అభివృద్ధి పనులు చేపడుతుంటే కాంగ్రెస్ వారు కేసులతో పనులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. తనను ఎదుర్కోలేక ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీలోకి వస్తాను టికెట్ ఇవ్వమని ఆడగగా అక్కడ మా సైదిరెడ్డి ఉన్నాడని నీకు టికెట్ ఎలా ఇస్తానని ముఖ్యమ ంత్రి చెప్పడంతో తిరిగి కాంగ్రెస్‌లో కొనసాగుతున్నాడని విమర్శించారు. ఉత్తమ్ సమావేశాలలో తనకు 50వేల మెజార్టీ వస్తుందని చెప్పుకుంటున్నాడని, కనీసం 50వేల ఓట్లయినా వస్తాయని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో రూ.4వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు నే రేడుచర్ల మున్సిపాలీ్టలో ఇప్పటికే రూ.25కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు, ముఖ్యమ ంత్రి మరో రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మొదట ఎమె ్మల్యే శానంపూడి సైదిరెడ్డికి మండలంలోని చిల్లేపల్లి మూసి వంతెన వద్ద ఘనస్వాగతం పలికి బాణసంచాలతో, పూలమాలలతో మోటార్ సైకిల్‌పై భారీ ర్యాలీతో హుజూర్‌నగర్ వరకు నిర్వహించారు. ఈ కా ర్య క్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ జయబాబు, ఎంపిపిలు లకుమల్ల జ్యోతిభిక్ష ం, పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసిలు కొప్పుల సైదిరెడ్డి, శైలజ, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణ, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొణతం సత్యనారాయణరెడ్డి, గ్రంధాలయ అ భివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సంఘం చైర్మన్ వీరయ్య, సహకార సంఘం చైర్మన్లు శాఖ మూరి శ్రీకాంత్, అనంతు శ్రీనివాస్‌గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెదసైదులు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, కౌన్సిలర్లు భాష, తాళ్లూరి సాయి, నాగవేణి, అలక సరిత, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, దొంతగాని శ్రీనివాస్, మాజీ జడ్‌పిటిసి అన్నపురెడ్డి నారాయణరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు పోకబత్తిని రాజేష్, నందిపాటి హిందుజ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు అసెంబ్లీ ఎన్నికల కోఆర్డినేటర్‌గా బందల సుభాష్



ఆలేరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎలక్షన్ కమిషన్ వ్యవహారాల కమిటీ చైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి అధ్యక్షన ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్యఅతిథిలుగా మాజీ ఐఏఎస్ అధికారి ఓంపాతక్ రాష్ట్ర అద్యక్షులు జి. కిషన్‌రెడ్డి ఆలేరు బీజేపీ అసెంబ్లీ ఎన్నికల కోఆర్డినేటర్ బందెల సుభాష్ ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్య తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ, కేంద్రంలోని పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ జెండా ఎగరవేయాలని బూతు స్థాయి నుండి అసెంబ్లీ లోక్ సభ వరకు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తల పనిచేయాలని పిలుపునిచ్చారు.

## భువనగిరి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న శివరాజ్ గౌడ్



భువనగిరి ప్రభాతవార్త:

భువనగిరి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి టికెట్ కోసం సర్పంచ్ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పశ్చిమట్ల శివరాజ్ గౌడ్ గురువారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల విభాగం అధికారికి దరఖాస్తు చేసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ వాహనాలలో ఆయన మద్దతుదారులు గాంధీభవన్‌కి రాగా వారితో కలిసి టికెట్ కోసం దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వల్లందాస్ ఆదినారాయణ, ననం కృష్ణ, శ్రీనివాస్ చారి, ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్, చుక్క స్వామి, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, ఎర్ర శ్రీరాంలు, మహేష్ నాయక్, మైలారం వెంకటేష్, విట్టల వెంకటేష్, ఆంజనేయులు, లౌదియ్య, రసూల్, పండు నాయక్, గంగాదేవి రవి పాల్గొన్నారు.

## కోదాడ కాంగ్రెస్ టిక్కెట్ ఎవరికీ కేటాయించలేదు

కోదాడ రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త

కోదాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని పార్టీ ఎఐసిసి ఎలక్షన్ కమిటీ ఎవరినీ కేటాయించలేదని, ప్రస్తుతం కేవలం ఎమ్మెల్యే ధరఖాస్తు అభ్యర్థుల వివరాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుందని త్వరలోనే కోదాడ కాంగ్రెస్ అభ్యర్థిని పార్టీ ఎలక్షన్ కమిటీ ప్రకటిస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎంఎస్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున ్న తీరును ఆయన పూర్తి స్థాయిలో వ్యతిరేకించారు. ప్రజలపై ప్రభుత్వాలు పన్నుల భారం మోపుతూ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశాయని విమర్శించారు. ప్రస్తుతం పంట పొలాలు ఎండిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత ్వం కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకే దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి వంటి పథకాలను తెరపైకి తీసుకువచ్చిందని కేవలం కొంత మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. అనేక ప్రజా సంఘాల మద్దతుతో పాటు విప్లవ భావాలు కలిగిన వ్యక్తిగా, బడుగు బలహీనవర్గాల యొక్క ఆశలను సాధించాలనే లక్ష్యంతో రాజకీయ రంగంలోకి అడుగు పెట్టానని తెలిపారు. అంతేకానీ అక్రమ వ్యాపారాలు చేస్తూ కోట్లు సంపాదించడానికి కాదన్నారు. కొంత మంది రాజకీయ అవగాహన లేని వారు నాపై మాట్లాడే చిల్లర మాటలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రాజకీయంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సారధ్యంలో పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేస్తానన్నారు. ప్రస్తుతం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు అధిష్టానానికి ధరఖాస్తు చేసుకున్నానని, తప్పనిసరిగా నా సేవలను గుర్తించి పార్టీ కోదాడ అసెంబ్లీ టిక్కెట్ నాకే కేటాయిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే కోదాడ అభ్యర్థి ప్రకటన ఉంటుందని ఆయన తెలిపారు.



## మేళ్ళచెరువు మండలంలో రూ.33 కోట్ల 3 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు

మండల సభలో వివరించిన ఎంపిడివో ఇసాక్ హుస్సేన్

మేళ్ళచెరువు ఆగస్ట్ 24 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ఎంపిడివో మహ ్మద్ ఇసాక్‌హుసే ్సన్, పంచాయితీరాజ్ ఏఈ రంగరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో రోడు్ల, గ్రామపంచాయితీ భవన నిర్మాణములు, అంగన్‌వాడీ కేంద్ర భవననిర్మాణములు, మన ఊరు, మన బడి పాఠశాలల అభివృద్ధి పనులు, స ్మశానవాటికలు, ఇంకా వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలకు రూ.33 కోట్ల 3లక్షల 94వేల నిధులతో పనులు జరుగుతున్నాయని వివరించారు. ఎస్‌డిఎఫ్ రూ.2కోట్ల 81లక్ష, జిపి భవనములు రూ.80లక్షలు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ రూ.2కోట్ల 57లక్షలు, సిడిపి రూ.35 లక్షలు, ఎంపి ల్యాండ్స్ రూ.19లక్షలు, ఎస్‌పిఎస్‌డిఎఫ్ మరియు సిఆర్ఆర్ రూ.6కోట్ల 33లక్షల 40వేలు, మండల జనరల్ ఫండ్ రూ.49లక్షల 67వేలు, జిల్లా పరిషత్ ఫండ్స్ రూ.48లక్షల 50వేలు, డిఎంఎఫ్‌టి రూ.15కోట్ల 66లక్షల 75వేలు, వైకుంఠదామాలు(క్రిమిటోరియా) రూ.1 కోటి 63లక్షల 80వేలు, ఎంఓఎంబి రూ.95 లక్షల 60వేలు మొత్తం రూ.33కోట్ల 3లక్షల 94వేల నిధులు, 398 పనులకు మంజూరు గురించి ఇందులో 329 పనులు పూర్తి అయినవని, ఇంకా 64 అభివృద్ధి పనులు చేయాల్సి ఉన్నాయని వివరించారు. మండల విద్యాధికారి భూక్యసైదానాయక్, పశువైద్యాధికారి డా.ఉషారాణి, తహసిల్దార్ జ్యోతి, మండల వైద్యాధికారి డా.వేణుగోపాల్‌నాయక్, విద్యుత్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణ, మిషన్ భగీరథ అనిల్, ఇస్మాయిల్, ఏపీఎం శ్రీనివాస్, ఏపివో శైలజ, సాంఘిక సంక్షేమ హాస్టల్ అధికారి భాస్కర్, ఆర్‌అండ్‌బి ఏఈ శివకుమార్, ఎంపివో కందుల వీరయ్య, మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, తమ తమ శాఖల ప్రగతి నివేదికలను వివరించారు. ఈ సభలో జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, గార్లపాటి వాసుదేవరావు, రామకృష్ణ, రహమాన్‌తోపాటు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తల నిర్ణయం మేరకు భవిష్యత్ కార్యాచరణ

### ఈ ఎన్నికలలో ఉద్యమకారులకు నిరాశే

### కార్యకర్తల ఒత్తిడి మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

### బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి వెల్లడి



నల్లగొండటౌన్ ఆగస్ట్ 24 ప్రభాతవార్త

కార్యకర్తల నిర్ణయం మేరకు తన భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని త్వరలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి తన నిర్ణయాన్ని తెలుపుతానని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి బుధవారం తెలిపారు. 2023లోజరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఈసారి అయినా నల్లగొండ నియోజకవర్గం నుండి పార్టీ టికెట్ ఉద్యమకారుడుఅయిన తనకు అవకాశం వస్తుంది అని ఆశపడ్డ ఉద్యమకారులకు రాకపోవడం నిరాశే మిగిలిందన్నారు. 2001 నుంచి పార్టీ అధినేత కెసిఆర్ సమక్షంలో పార్టీలో చేరిన నాటి నుండి ఎన్నో ఆటుపోట ్లను అధిగమిస్తూ పార్టీ బలోపేతానికి అహరి ్నశలు శ్రమించి పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ఎనలేని కృషి చేశానని తెలిపారు. 2009 ఎన్నికల పొత్తులో భాగంగా అవకాశం దక్కకపోయినా రాష్ట్రం సాధిస్తే చాలని ముందుకు సాగానని అన్నారు. 2014లో అందరి కృషి, అధినేత కెసిఆర్ కార్యదీక్షతో రాష్ట్రం సాధించిన పార్టీ అధినేత అవకాశం కల్పించకపోయినా పార్టీ అదేశానుసారం ఆనాటి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశామన్నారు. 2018లో కూడా ప్రత్యర్థి పార్టీ నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ ఇస్తే అప్పటి పరిస్థితిని వ్యతిరేకించిన అధినేత నిర్ణయం మేరకు మ ంత్రి నిర్ణయం మేరకు పార్టీ అభ ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. 2019లో పార్లమెంట్ ఎన్నికలలో చివరి నిముషం వరకు పార్టీ అభ ్యర్థి గా తనను ప్రకటిస్తాం అని తెలిపి చివరకు పార్టీకి సంబంధం లేని వ్యక్తిని బరిలో నిలిపితే కలత చెందిన తనను రానున్న రోజుల్లో పార్టీ ఉన్నత పదవిని ఇచ్చి గౌరవించుకుంటుందని అధినేత హామీ ఇవ్వడంతో ఆ హామీ మేరకుపార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేశానని తెలిపారు. ఈ 9 సంవత్సరాలు కార్యకర్తలకు సర్దిచెప్పుకోలేక స్వరా ష్ట్రంలో, స్వపాలనలో జరుగుతున్న అవమానాలను తట్టుకోలేక అన్ని అధిగమించి ఈసారి అయినా అధినేత కెసిఆర్ అవకాశం కల్పిస్తారని ఆశపడి, మొన్న ప్రకటించిన జాబితాలోతనకు మరోసారి మొండి చేయి చూపడంతో తీవ్ర కలత చెందిన కార్యకర్తలు రానున్న శాసనసభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని కోరారని అన్నారు. వారి నిర్ణయం మేరకు రానున్న ఎన్నికలలో పోటీ చేసే విషయమై ముఖ్య నాయకులతో కలిసి వారి అభీష్టం మేరకు నిర్ణయం తీసుకుంటామని తన స్నేహితులతో తెలిపారు.




# దళితుల భూ అక్రమణను అడ్డుకోండి

*వెంకటాద్రిపాలెం(మిర్యాలగూడరూరల్), ఆగస్టు 24 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలోని సర్వేనెంబర్ 14లో స్వాధీన అనుభవంలో గల రెండు గుంటల ఖాళీ స్థలాన్ని స్థానిక సర్పంచ్ అక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని గురువారం బాధితుడు మదుపు సైదులు ఆరోపించారు. ఈ మేరకు మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ ఈ స్థలానికి సంబంధం లేని వ్యక్తులు కొందరు గతంలో ఈ స్థలాన్ని గ్రామపంచాయతీ నిర్మాణానికి ఇచ్చినట్లుగా పేర్కొంటూ తన అనుభవంలో గల పెంట దిబ్బలు చేసుకున్న ఖాళీ స్థలాన్ని అధికార పార్టీకి చెందిన సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి గతంలో గ్రామపంచాయతీ నిర్మాణానికి కేటాయించి సర్వే నెంబర్ 16లోనే హద్దుల్లో కాకుండా సర్వే నెంబర్ 14లోని తమ స్థలాన్ని కాజేయాలని చూస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ



నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలం గ్రామంలో వేరేచోట ఉందని, అది వదిలేసి నాకున్న కొద్దిపాటి ఖాళీ స్థలాన్ని అక్రమించవనే ప్రయత్నాన్ని అధికారులు నిలువరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయపాటి శివ, శ్యాంసన్, సైదమ్మ, రూతమ్మ, జ్యోతి, సైదులు, నగేష్, రాము, ఈదయ్య, సిహెచ్ పెద సైదులు, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఈనెల 28న వేదపండితులచే వరుణయాగం

*మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త*

పట్టణంలోని శ్రీభ్రమరాంబదేవి సమేత శ్రీమల్లిఖార్జునస్వామి వారి మెయిన్ బజార్ శివాలయంలో ఈనెల 28న శ్రావణమాసం రెండవ సోమవారం ఉదయం 9గంటల నుండి సహస్ర ఘట్టాభిషేకం(వరుణయాగం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటి చైర్మన్ డాక్టర్ బండారు కుశలయ్య తెలిపారు. గురువారం శివాలయంలో ఆలయకమిటి చైర్మన్,రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి)తో పాటు ఆలయ కమిటి సభ్యులతో వరుణయాగం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుశలయ్య మాట్లాడుతూ రాష్ట్రమంతా వర్షాలు లేక కుంటలు చెరువులు ఎండిపోయాయని, శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యామ్‌లు నిండలేదని, వర్షాలు లేక పంటలు పొలాలు సైతం ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. వర్షాలు భాగా కురవాలని, పంటలు



సమృద్ధిగా పండాలని..శ్రీమల్లిఖార్జునస్వామి వారికి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్వర్యంలో ఉదయం 9గంటల నుండి వేదపండితులచే విరాటపర్వం, వరుణ హోమం, రుద్రహోమం, పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి శ్రీనివాస్, రంగ లింగయ్య, పయిడిమర్రి సురేష్, కొండూరు రంగయ్య, జయిని రవికుమార్, ఏచూరి లక్ష్మినర్సింహారావు, వెంకట సీతారామయ్య, జయిని రాములు, పొలిశెట్టి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్షం అధ్వర్యంలో ధర్నా..సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

*ఉట్లపల్లి(మిర్యాలగూడరూరల్), ఆగస్టు 24 ప్రభాతవార్త*

సంక్షేమ పథకాలన్నీ అనర్హులకు కేటాయిస్తున్నారంటూ ఆరోపిస్తూ మిర్యాలగూడ మండలం ఉట్లపల్లిలో అఖిలపక్షం అధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో సంక్షేమ పథకాలన్నీ అధికారులు పక్కదారి పట్టిస్తున్నారన్నారు. నిజమైన అర్హులకు పథకాలు అందడం లేదంటూ గ్రామంలో గృహలక్ష్మి పథకం కింద 35 ఇండ్లు మంజూరు కాగా నిజమైన అర్హులకు ఒకటి కూడా రాకపోగా అధికార పార్టీ నాయకులు అనర్హులకు కట్టబెట్టారని ఆరోపించారు. దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు తదితర సంక్షేమ పథకాలన్నీ



బిఆర్ఎస్ కార్యకర్తలకు కట్టబెడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ జరిపి నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బట్టు వెంకన్న, బట్టు నాగయ్య, వీరబాబు, బొంగరాల కిరణ్, నాగరాజ్, వెంకన్న, పిన్నం వెంకటాచారి, మైనార్టీ సభ్యులు ఎస్‌కె షాలు, ఎస్‌కె బిక్కం, నజీర్, సైదులు, బిజెపి నాయకులు పిన్నం బ్రహ్మచారి, నాగరాజు, వేణు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ విజయవంతం పట్ల ప్రగతి విద్యార్థుల ర్యాలీ

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 24 ప్రభాతవార్త*



చంద్రయాన్ విక్రమ్ లా ్యండర్‌ను సురక్షితంగా చంద్రుని ఉపరితలంపై దిగ్విజయంగా దింపిన సందర్భంగా స్థానిక ప్రగతి విద్యార్థిని విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఇస్రో సాధించిన విజయాన్ని పలువురికి తెలియజేసేవిధంగా నిజమైన రాకెట్‌ను తలపించే విధంగా రాకెట్‌ను తయారు చేసి నినాదాలు ప్లకార్డులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొప్పుల రంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొప్పుల భాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతూప్రపంచ దేశాలన్నీ భారతదేశంవైపు చూసే విధంగా విజయాన్ని సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ పతాకాన్ని ప్రపంచంలో అగ్రగామిగా చేసేవిధంగా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24గంటలు విద్యుత్ సరఫరా చేయాలని..సబ్ స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

*మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండల పరిధిలోని పలు గ్రామాల కౌలు రైతులు 24గంటలు విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ ఇందిరమ్మకాలనీ సబ్‌స్టేషన్ వద్ద గురువారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 24గంటల విద్యుత్ సరఫరా చేయాలని, పంటలను కాపాడాలని కౌలు రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటలు ఇవ్వకపోవడంతో నాటేసిన వరి పొలాలు ఎండిపోతున్నాయని ఆరోపించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తేనే పంటలు చేతికి వస్తాయన్నారు. సిఎం కెసిఆర్, అధికారులు స్పందించి వెంటనే 24గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రత్యేక పూజలు:

*ఆలేరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల మూడోసారి గొంగిడి సునీతను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రోజున బీఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, మహేందర్ అన్న యువసేన అధ్యక్షులు జూకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్మాత కామిటికారి అశోక్, బీఆర్ఎస్ యూత్ పట్టణ నాయకులు ఎస్‌కే మహమూద్, జింకల భరత్, మైసెట్టి మహేందర్, గూడెపు మాదవ్, రాంమూర్తి, శివ, భరత్, కళ్యాణ్, బరత్, తదితరులు పాల్గొన్నారు.

## అల్ మాదీనాట్రస్ట్ అధ్వర్యంలో భోజనం ప్యాకెట్ల పంపిణీ

*మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 24 ప్రభాతవార్త*



పట్టణంలోని ఏరియా అస్పత్రిలో రోగుల వెంట వచ్చే సహాయకులకు సుమారు 120 మందికి భోజనం ప్యాకెట్లను సీనియర్ జర్నలిస్టులు ఖాజాహమీదొద్దీన్, నరేందర్‌రెడ్డి, అస్లాం, నాజిమొద్దీన్, అయూబ్‌ల చేతులమీదుగా పంపిణీ చేశారు. అల్ మదినా చారిటబుల్‌ట్రస్ట్ నిర్వాహకులు ఉమర్ అఖిల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా అసుపత్రిలోని రోగుల వెంట వచ్చే సహాయకులకు ప్రతి గురువారం భోజన ప్యాకెట్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహక సభ్యులు ఉర్దూ జర్నలిస్టులు హఫీజ్, రఫీయుద్దీన్, హఫీజ్ రఫిక్‌ఖాన్‌తో పాటు ఇంతియాజ్‌ఖాన్, జియాయూనస్, నజీర్, అసుపత్రి సిబ్బంది నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి సత్తా చాటాలి

*మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 24 ప్రభాతవార్త*



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి సత్తా చాటాలని తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణకమిటి సభ్యులు, మిర్యాలగూడ టిడిపి నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక హనుమాన్‌పేటలోని మిర్యాలగూడ ఫంక్షన్‌హాల్ భవన సముదాయంలో టిడిపి నూతన కార్యాలయాన్ని అయన ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ అధికార బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న విషయాన్ని టిడిపి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి తెలియజేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి ప్రజలే బుద్దిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, నసీరొద్దీన్‌బాబా, చిలకల వెంకన్నయాదవ్, గంధం శ్రీనివాస్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మచ్చ సైదులు, మున్నా, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, సైదానాయక్, నాగేందర్, అనంతరాములు, రామారావు, వెంకటేశ్వర్లు, శంకర్‌రావు, రమేష్‌నాయక్, నవీన్, శోభన్, వెంకటరెడ్డి, సయ్యద్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని రెట్టింపు చేసిన సీఎం కెసిఆర్

పెన్‌పహాడ్, ఆగస్టు 24 ప్రభాతవార్త

సమాజంలో వికలాంగుల గౌరవాన్ని మరింత పెంచిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని జడ్పీటీసి మామిడి అనిత అంజయ్య, గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో దివ్యాంగులకు రూ. 4016 పెన్షన్ లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వికలాంగులకు ఇస్తున్న రూ. 3016 సరిపోవడం లేదని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రూ. 4016 ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. దివ్యాంగుల తలరాతలు మార్చిన సీఎం కెసిఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఫించన్ పెంచాలని ఎవరు అడగకున్నా వారి సమస్యలు తెలిసిన మహానేత మరో రూ. 1000 పెంచి ఆర్థికంగా భరోసా నింపారని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దివ్యాంగులకు ఇంత పెద ్ద మొత్తంలో



సామాజిక ఫించన్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ప్రధాని స్వంత రాష్ట్రంలో కేవలం రూ. 950 మాత్రమే ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి పరంధాములు, పొదిల నాగార్జున, దంతాల వె ంకటేశ్వర్లు, కట్ల నాగార్జున, షేక్ మస్తాన్, చిట్టెపు నారాయణరెడ్డి, షేక్ మైబెల్లి, బ్రాంచ్ పోస్టుమాస్టర్ ఆంజనేయులు, చాంద్, ముజిప్‌ఖాన్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వాన్ని బలపరచాలి

పెన్‌పహాడ్, ఆగస్టు 24 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేఆయలని పాండిచ్చేరి బిజెపి ఎమ్మెల్యే అశోక్‌బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్‌లో మండల పార్టీ అధ్యక్షుడు పోకల రాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రవాస్ యోజన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. భారత ప్రజలను కరోనా లాంటి వ్యాధి కాలంలో కంటికి రెప్పలా కాపాడుకున్న ఘనత మోడీదేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఉచిత పథకాలతో మభ్యపెట్టిత మోసం చేస్తుందన్నారు. ప్రజలు ఇప్పటికైనా తెలుసుకుని బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోదీని బలపరచాలని కోరారు. 27న ఖమ్మంలో జరిగే అమిత్‌షా సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు



సంకినేని వరుణ్‌రావు, జిల్లా కార్యదర్శి సలిగంటి వీరేందర్, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు కట్కూరి కార్తీక్‌రెడ్డి, మండల ఇంచార్జి పోకల వెంకటేశ్వర్లు, నాయకులు చెన్ను రమణారెడ్డి, బొలిశెట్టి భిక్షమయ్య, నునావత్ నరహరి, తూముల సాయి, గూడపూరి శ్రీనివాస్, చామకూరి వెంకటేష్, ఎగ్గడి సతీష్, ఈశ్వరయ్య, మీసాల శ్రీరామ్, ఒగ్గు రాములు, షేక్ బాష, వెంకన్న, మట్టయ్య, సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాన్ని ఆపేది లేదు

సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీఎంబర్స్ మెంట్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్య ంలో వందలాది మంది విద్యార్థులతో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ముందు బైటాయించి నినాదాలు చేశారు. పెద్ద ఎత్తున పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ మాట్లాడుతూ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేయాల్సి న రూ. 5117 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్ మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. విద్యా సంవత్స రం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటి వరకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు అందజేయలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు లేక, సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు అనేక



రకాల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, కెజిబివిలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంకకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బానోతు వినోద్‌కుమార్, తాళ్ల వినయ్, క్రాంతికుమార్, వినయ్, మహేష్, రాకేష్, అనిల్, వెకటేష్, శివ, నవ్యశృతి, సౌజన్య, సంధ్య, భార్గవి, పూజిత, ప్రియాంక, స్వాతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి పేరుతో సంపదను లూటీ చేస్తున్న మోదీ

సూర్యాపేట రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఆర్ఎస్ఎస్, మోదీ ప్రభుత్వం దేశభక్తి, జాతీయత అని చెబుతూనే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ అమ్మకానికి పెడుతుందని ఐఎఫ్‌టియు జాతీయ ఉపాధ్యక్షుడు బి. ప్రదీప్ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడం, అమ్మకానికి పెట్టడంను ఆపాలని డిమాండ్ చేస్తూ ఛలో హైద్రాబాద్, ఇందిరాపార్కు ధర్నాను విజయవంతం చేయాలన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఐఎఫ్‌టియు ఉమ్మడి నల్లగొండ జిల్లా ముఖ్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గడిచిన తొమ్మిది సంవత్స రాల మోదీ పాలన మొత్తం ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను కొనసాగించిందన్నారు. స్వదేశీ విధానాన్ని అమలు చేస్తామని చెప్పిన మోదీ విదేశీ విధానాన్ని వేగవంతం చేసిందన్నారు. రైతుల సబ్సి డీలు రద్దు చేసిందని, ఎరువులు, పురుగు మందులు, విత్తనాల కల్తీ, ఎన్నడూ లేని



విధంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచిందన్నారు. సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు, పేదలు, కష్టజీవులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆర్థిక భారాలకు గురయ్యారన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామళ్ల నవీన్, గంటా నాగయ్య, కొంగరి సాయిరాం, కునుకుంట్ల సైదులు, బొ ంగరాల నర్సి ంహ, బొమ్మన నాగేష్, కామళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల యువ, మహిళా మోర్చా కమిటీల ఎన్నిక

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు(ఎం) మండల బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షులుగా టి రేపక గ్రామానికి చెందిన పిక్క పరుషరాము, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా లింగరాజుపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల అనిత సత్తిరెడ్డిని నియమిస్తూ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి నియమకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బిక్షపతి, రవీందర్ నాయకులు ఇంద్రారెడ్డి, కాశీనాథ్, సత్యనారాయణ, దయ్యాల కుమార్, మజ్జిగ నరేష్, ఉప్పలయ్య, శివలింగం, బాలనరసయ్య తదితరులు పాల్గొన్నారు.




# కొనసాగుతున్న సెకండ్ ఎఎన్ఎంల సమ్మె

సూర్యాపేట రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త

సెకండ్ ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. గత ఎనిమిది రోజులుగా ఎఎన్ఎంలు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత ్వం పట్టించుకోవడం అన్యా యమంటున్నారు. గు రువారం రెండవ ఎఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మెకు పలు పార్టీల నాయకులు సంఘీభావం తెలియ జేశారు. ఈ సందర్భంగా పలువు రు మాట్లాడుతూ గత 16 సంవత్స రాలుగా సెకండ్ ఎఎన్ఎంలు నిర్విరామంగా ఆరోగ్యవంతమైన సమాజం కోసం పనిచేస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీం కోర్టు చెప్పిన సమాన పనికి సమాన వేతనం తీర్పు సెకండ్ ఎఎన్ఎంలకు వర్తింపజేయాలన్నారు. సెకండ్ ఎఎన్ఎంలందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని, నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, దంతాల రాంబాబు, నిమ్మల ప్రభాకర్, బూర వెంకటేశ్వర్లు, చామల అశోక్‌కుమార్, ఎఎన్ఎంలు అనురాధ, రూప, రాణి, మమత, సాక్షి, రజిని, గోపమ్మ పాల్గొన్నారు.




# బిసిలకు అన్యాయం చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం

సూర్యాపేట రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వంలో బిసిలకు తీరని అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యయాదవ్ అన్నారు. నల్లగొండ డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం బీసీలను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిసిలకు 50 శాతం రిజర్వేషన్ అని చెబుతూ నాటి నుండి అన్యాయం చేస్తూనే ఉందన్నారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్రంలోని బిసిలు కండ్లు తెరచి రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో బిసిల భారీ బహిరంగ సభను నిర్వహించబోతున్నామని తెలియజేశారు. బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరగాలంటే వట్టే జానయ్యయాదవ్ లాంటి నాయకులకు అవకాశం ఇస్తేనే తప్ప మనకు న్యాయం జరగదని ఇస్తే ప్రజలు ప్రజలు వట్టె జానయ్యను ఎమ్మెల్యే చూడాలనుకుంటున్నారని ఆయన అన్నారు.



# టిక్కెట్ల కేటాయింపులో బిసిలకు అన్యాయం

ప్రభాతవార్త, సూర్యాపేట

బిఆర్ఎస్ పార్టీ బిసిలకు టిక్కెట్ల కేటాయింపులో అన్యాయం చేసిందంటూ బిసి సం క్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సి ంహ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మ జ్యోతిరావ్‌పూలే విగ్రహం వద్ద గురువారం నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నర్సి ంహ మాటా ్లడుతూ 60 శాతం ఉన్న బిసిలకు కేవలం 23 సీట్లు పార్టీ కేటాయించిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో బిసిల పోరాటం మరువలేనిదన్నారు. పలువురు బిసిలు ఆత్మబలిదానాలకు పాల్పడ్డ విషయాన్ని గుర్తు చేశారు. బిసిలను అణచివేయడం సరైంది కాదన్నారు. 10 శాతం ఉన్న అగ్రకులాలకు 60 సీట్లను కేటాయించి 60 శాతం ఉన్న బిసిలకు 23 సీట్లు కేటాయించడం ఎంత మేరకు సమంజసమన్నారు. 50 శాతం టిక్కెట్లు ఇస్తామని డిక్లరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 10న హైద్రాబాద్‌లో జరిగే బిసి సింహగర్జన సభలో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జానయ్య, సంపత్‌నాయుడు, లింగయ్యయాదవ్, వాసుదేవ్, విజయకృష్ణ, పల్సా సైదులు, నాగేందర్, జానకిరాములు, రామచంద్రయయాదవ్ పాల్గొన్నారు.



# ఘనంగా జయహో చంద్రయాన్ -3 సంబురాలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చేపటిన్టన అంతరిక్ష పరిశోధనాలో భాగంగా చంద్రయాన్-3 ప్రయోగం చంద్రకక్ష్యను దాటుకొని చంద్రునిపై దిగిన సందర్భంగా, చంద్రునిపై చేరుకున్న మొదటి దేశంగా అదేవిధంగా దక్షిణ ధృవం చేరుకున్న మొదటి దేశంగా మన భారత్ అవతరించిన శుభసందర్భంగా ఆత్మకూర్ హై స్కూల్ దగ్గర గల నేతాజీ విగ్రహం వద్ద నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో బ్రిలియంట్ స్కూల్, సరస్వతీ విద్యాలయం విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి చంద్రయాన్ ఉపయోగాలు ఇస్రో ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు ప్రతికంఠం శంతన్‌రాజు, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ, సరస్వతీ విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నరసయ్య, బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పావని కోటేశ్వర్, యాస మహేందర్, గడ్డం సతీష్, అఖిల్, మాల నరేష్, సాయిరాం, వంశీ తదితరులు పాల్గొన్నారు



# సంగ్య తండా నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

తుర్కపల్లి, ప్రభాతవార్త :
తుర్కపల్లి మండలం సంగ్యతండా నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు సుమారు 100మందిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరినవారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ఆలేరు నియోజకర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నామని ప్రతి ఒక్కరం సైనికుల్లా పనిచేసి బీర్ల ఐలయ్యని ఆలేరు ఎమ్మెల్యే గా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, తుర్కపల్లి పట్టన అధ్యక్షులు సోమల్ల వెంకటేష్, ఎంపిటీసీ మోహన్ బాబు, ఎస్టీ సెల్ పట్టు నాయక్, ఎస్సీ సెల్ సోన్నయిన రఘు, బీసీ సెల్ రామగోని వెంకటేష్, ఉపసర్పంచ్ వెంకటేష్, ఓబిసి జిల్లా కార్యదర్శి దొంకెన వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, సీనియర్ నాయకులు సురేందర్ నాయక్,నరేందర్, నవీన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# పూలే విగ్రహం వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో నిరసన

భువనగిరి ప్రభాతవార్త:
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే చౌరస్తా పూలే విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంగం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి అధ్యక్షతన బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యఅతిధిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ 23 సీట్లకే బీసీలను పరిమితి చేయడం కావాలని బీసీలను రాజకీయంగా అధికారం దక్కకుండా అణగదొక్కడమే అని, బీఆర్ఎస్ పార్టీని బీసీల ద్రోహి పార్టీగా మేము ప్రకటిస్తున్నామని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీలో పని చేస్తూ టికెట్ రాని బీసీలను అవసరమైతే ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నిలబెట్టిన నరే బిఆర్ఎస్ పార్టీని ఓడగొడతామని, బీసీలను అనగదొక్కాలని చూసే ఏ రాజకీయ పార్టీని కూడా వదిలిపెట్టేది లేదని, ఆయన బిఆర్ఎస్ పార్టీని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గోట్టిపాముల బాబురావు, జూకంటి ప్రవీణ్‌కుమార్, సాయిని యాదగిరి, బోయిన రూప్సీ ముదిరాజ్, ఎరుకల వెంకటేష్ గౌడ్, అశోక చారి, సాంబేష్, గుండు జ్యోతి, దేవరకొండ నరసింహచారి, గుండు నరసింహా గౌడ్, గౌలి కార్ కిషన్ పాల్గొన్నారు.



## తుర్కపల్లి యువత ఆధ్వర్యంలో చంద్రయాన్-3 సంబరాలు

తుర్కపల్లి, ప్రభాతవార్త :
తుర్కపల్లి మండల కేంద్రంలోని యువత ఆధ్వర్యంలో గురువారం చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడం పట్ల చందమామపై కాలుమోపిన విక్రమ్ ల్యాండర్ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులకు శుభాకాంక్షలు తెలుపుతూ తుర్కపల్లి మండల కేంద్రంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తాలో టపాకాయలు కాల్చి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్కూరి గణేష్ గౌడ్, కందుకూరి వేణు, పాముల రాజు, దొంకున వంశీ, ఆకుల దుర్గాప్రసాద్, షేక్ షాదుల, కళాశిక జగదీష్, శేకర్, భాను, భరత్, సాయి, కిరణ్, పిఎంఎం హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు పెన్షన్ డబ్బులు పంపిణీ

గుండాల ప్రభాతవార్త:
మండలంలోని గంగాపురం గ్రామంలో దివ్యాంగులకు ప్రభుత్వం పెంచినటువంటి రూ.4016 పెన్షన్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార సైదులు, ఉపసర్పంచ్ కాశీ మంజుల, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## థాయిల్యాండ్‌లో జరుగుతున్న కో.ఆపరేటివ్ ఇన్సిట్యూషన్స్‌లో సదస్సులో పాల్గొన్న మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో అంతర్జాతీయ సహకార సంఘాల అభివృద్ధిపై జరుగుతున్న రెండవ రోజు సదస్సులో(వర్క్‌షాప్) భాగంగా బుధవారం ఈ ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ అండ్ క్రెడిట్ కోఆపరేటివ్ ఆఫ్ థాయిలాండ్ లిమిటెడ్ ఇన్సిట్యూషన్స్‌ని ఎన్ఏఎఫ్ఎస్‌సిఓబీయు తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ మానకొండూరు రవీందర్‌రావుతో పాటు నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వివిధ జిల్లాల డిసిసిబి ఛైర్మన్లు, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ ఎండి తదితరులు పాల్గొన్నారు.




## మోతీరామ్ తండాలో పశు వైద్య శిబిరం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం మోతీరాం తండా గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ క్యాంపు, గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి నల్లగొండ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బిచ్చు నాయక్, మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ జనార్ధన్, ఎల్ ఎస్ ఏలు శేఖర్, విఏలు రాఘవేందర్, శంషుద్దీన్, గోపాలమిత్ర సూపర్వైజర్ భానుచందర్,గోపాలమిత్రలు వీరు నాయక్, హర్ష, మహేష్, కరుణాకర్, పెండెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పూర్వ విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబిబిఎస్ సీట్లు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు ముగ్గురికి ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో ఎంబిబిఎస్ సీట్లు లభించినట్లు ప్రిన్సిపాల్ నరసింహాచార్యులు తెలిపారు. గురువారం ఆయన విలేకరులకు వివరాలు చెప్పారు. 2019 ఎస్ఎస్సి బ్యాచ్ ముగ్గురు విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు.

## బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

గుండాల ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ఆలేరు బిఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించడంపై గుండాల బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని, మంత్రి కావాలని గుండాల మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అట్ల రంజిత్‌రెడ్డి, గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూతగాదాలతో వ్యక్తులపై దాడి, కేసు నమోదు

వలిగొండ ప్రభాతవార్త:
భూతగాదాలతో వ్యక్తులపై దాడులు జరిగిన సంఘటన మండలంలోని పహిల్వాన్‌పురంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితురాలు గొర్ల మంజుల గురువారం పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన వివరాలు బుధవారం రాత్రి 8 గంటల సమయంలో మా ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో మా పాలివారు గొర్ల ఐలయ్య, గొర్ల పాండు, గొర్ల భారతమ్మ, మా కులస్తులు తోటకూరి గోపాల్, తోటకూరి ప్రశాంత్ భూతగాదా విషయంలో గొడ్డంల్లు, కర్రలతో దాడి చేయడానికి రాగా ఉరివారు అడ్డుకోవడంతో గొడ్డంల్లు, కర్రలు వదిలి మిమ్మలను ఎప్పటికైనా చంపుతామని బెదిరించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.

# హుజూర్‌నగర్‌లో అనధికారిక పెస్టిసైడ్స్ నిల్వలు

## - తాత్కాలికంగా రెండు గోడౌన్లు సీజ్

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 24 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న లక్ష్మి సీడ్స్ ఫెర్టిలైజర్స్ షాపుకు సంధించిన రెండు గోడౌన్లలో అనధికారికంగా ఫెస్టిసైడ్స్ నిల్వలు చేశారని ప్రముఖ పెస్టిసైడ్స్ కంపెనీల ప్రతినిధులుఆరోపించారు. అనధికారిక నిల్వలపై విచారణ చేపట్టాలని వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం వ్యవసాయ, రెవెను ్యశాఖ అధికారులు రెండు గోడౌన్లను తనిఖీ చేసి విచారణ చేశారు. కాగా ఆ రెండింటిలో లక్షలాది రూపాయల పురుగుల, కలుపు నివారణ మందులు ఉన్నట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా ఆ గోడౌన్లకు ఎటువంటి నేమ్ బోర్డ్సు, బ్లాక్ నెంబర్స్ లేకపోవడం, షాప్‌కు సంబంధించిన యజమాని అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. విచారణ అనంతరం వ్యవసాయ అధికారి స్వర్ణ మాట్లాడుతూ ..గోడౌన్లలో అనధికారికనిల్వలు



గుర్తించామన్నారు. వాటికి సంబంధించిన ఇన్‌వాయిస్, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు పరిశీలించి ఎక్కడ నుండి తీసుకు వచ్చారనే విషయాన్ని తెలుస్తామన్నారు. ఇందులో ఎటువంటి లోపాలున్నా కేసులు నమోదు చేస్తామన్నారు. అనుమానాలు ఉంటే ఒరిజనల్స్ లేదా నకిలీవా నిర్ధారించడానికి శాంపిల్స్ లా ్యబ్‌కు కూడా పంపుతామని చెప్పారు. ఫెస్టిసైడ్స్‌కు సంబంధించి రశీదులు, పేపర్లు పరిశీలించే వరకు తాత్కాలికంగా గోడౌన్లకు తాళాలు వేసి సీజ్ రు. విచారణలో మండల వ్యవసాయాధికారి స్వర్ణ, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఆర్ఐ షరీఫ్, ఏఈవో నరేష్, ఫెర్టిలైజర్ కంపెనీ ప్రతినిధులు ఉన్నారు.

# ముదిరాజ్ కులానికి అన్యాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ

మంథని - ప్రభాతవార్త

ఇటీవల బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన 115 అసెంబ్లీ సీట్లలో ఒక్కసీటు కూడ ముదిరాజ్ కులస్థులకు కేటాయించక పోవటం పట్ల బిఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ కులానికి అన్యాయం చేసిందని ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇంఛార్జ్ అట్టెం రమేష్ ముదిరాజ్ పేర్కొన్నాడు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ జెండాలు మోసిన ముదిరాజ్ కులస్తుల్లో ఒక్కరికి కూడ టికెట్ కేటాయించకపోవటం శోచనీయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ రెండు సార్లు ముదిరాజ్ కులస్థుల సహకారంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవార్గల్లో 20 నియోజకవర్గాల్లో ముదిరాజ్ కులస్థుల ఓట్లు కీలకంగా ఉన్నాయని 40స్థానాల్లో బిసి కులాలను కలుపుకుంటే 30 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములు డిసైడ్ చేసే చేస్తామన్నారు. ముదిరాజ్ కులానికి బిఆర్ఎస్ పార్టీ చేసిన అన్యాయాన్ని తాము సహించలేకపోతున్నామని బ ఇఆర్ఎస్ పార్టీలో ఉన్న ముదిరాజ్‌లందరు పార్టీకి రాజీనామా చేయటానికి సిద్దంగా



ఉన్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మంథని మండల కన్వీనర్ ఊదరి మల్లేశ్, రామగిరి మండల కన్వీనర్ ఓదెలు, సాగర్ల తిరుపతి, మల్లయ్య సాదువుల తిరుపతి, ఊదరి నాగరాజు, గంగుల శంకర్, రాచకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తేవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

చాలా ఏళ్ళ క్రితం నిర్మితమై శిథిలావస్థకు చేరుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తెస్తామంటున్న తెలంగాణ ప్రభుత్వం ఆచరించడంలో పూర్తిగా విఫలమైందని రాష్ట్ర కాంగ్రెస్ బిసి మహిళ లీడర్, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క ధ్వజమెత్తారు. గురువారం ఆమె హైదరాబాద్ నుండి మెట్‌పల్లిలోని స్థానిక విలేకరులో ఆమె మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల సర్కార్ బడులను కొమొరెడ్డి కరం చందర్ సందర్శించినప్పుడు పాఠశాలల పరిస్థితులు అక్కడి నిర్వహణ తీరును చూసి చలించిపోయారాని, ప్రైవేట్ పాఠశాలల్లో చదివిపించే ఆర్థికస్థోమత లేని నిరుపేద తల్లిద ం్రడులు సర్కార్ బళ్ళను నమ్ముకుని వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే అక్కడ విద్యాబోధన దేవుడెరుగునని కనీస సదుపాయాలు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. మన ఊరు మన బడడి పథకం కింద సర్కార్ బళ్ళను సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పుకుంటున్న ప్రభుత్వం విద్యుత్ సరఫరా లేక విద్యార్థులు టీచర్లు ఇబ్బంది పడాల్సి వస్తుందని కోరుట్ల నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గత విద్యా సంవత్సరం చివరి దశలో మెట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలను కొమొరెడి కరంచంద్ సందర్శించినప్పుడు అక్కడి పాఠశాలల దుస్తితి చూసి చలించి పోయిన కరంచంద్ అక్కడికక్కడే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్రరెడ్డితో మాట్లాడి పాఠశాలల నిర్వహణ తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారాని అలాగే అక్కడి తరగతి గదుల్లో పనికి రాకుండా ఉన్న బ్లాక్‌బోర్డుల స్తానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసి గడ్డి మొక్కలతో అపరిశుభ్రంగా ఉన్న పాఠశాలలను మున్సిపల్ సిబ్బంది చే శుభ్రం చేయించారాని, నీటి వసతు ఏర్పాటు చేశారాని గుర్తుకు చేశారు. తాను, తన భర్త కొమొరెడ్డి రాములు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని పల్లెలు, తండాలు మొదలుకుని మున్సిపల్ పట్టణాల వరకు ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రత్యేకదృష్టి సారించి బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ తీరుపై విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల దుస్తితిపై, పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలిన కోరారు.


# ముదిరాజ్ కులానికి అన్యాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ

మంథని - ప్రభాతవార్త

ఇటీవల బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన 115 అసెంబ్లీ సీట్లలో ఒక్కసీటు కూడ ముదిరాజ్ కులస్థులకు కేటాయించక పోవటం పట్ల బిఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ కులానికి అన్యాయం చేసిందని ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇంఛార్జ్ అట్టెం రమేష్ ముదిరాజ్ పేర్కొన్నాడు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ జెండాలు మోసిన ముదిరాజ్ కులస్తుల్లో ఒక్కరికి కూడ టికెట్ కేటాయించకపోవటం శోచనీయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ రెండు సార్లు ముదిరాజ్ కులస్థుల సహకారంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవార్గల్లో 20 నియోజకవర్గాల్లో ముదిరాజ్ కులస్థుల ఓట్లు కీలకంగా ఉన్నాయని 40స్థానాల్లో బిసి కులాలను కలుపుకుంటే 30 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములు డిసైడ్ చేసే చేస్తామన్నారు. ముదిరాజ్ కులానికి బిఆర్ఎస్



పార్టీ చేసిన అన్యాయాన్ని తాము సహించలేకపోతున్నామని బ ఇఆర్ఎస్ పార్టీలో ఉన్న ముదిరాజ్‌లందరు పార్టీకి రాజీనామా చేయటానికి సిద్దంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మంథని మండల కన్వీనర్ ఊదరి మల్లేశ్, రామగిరి మండల కన్వీనర్ ఓదెలు, సాగర్ల తిరుపతి, మల్లయ్య సాదువుల తిరుపతి, ఊదరి నాగరాజు, గంగుల శంకర్, రాచకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# దిర్శించర్ల పాఠశాలకు కంప్యూటర్ దుస్తులు పంపిణీ

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 24 ప్రభాతవార్త




నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు జూనియర్ సహాయకులు, లయన్ ్సక్లబ్ సభ్యుడు నూకల కోటిరెడ్డి సౌజన్య ంతో రూ.30వేల విలువైన కంప్యూటర్, విద్యార్థినిలకురూ.15వేల విలువ గల సివిల్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పాఠశాలలో 12సంవత్సరాలుగా విధులు నిర ్వహిస్తూ పాఠశాల పట్ల ప్రేమాభిమానాలతో అవసరమైన కంప్యూటర్, విద్యార్థులకు సివిల్ దుస్తులను లయన్ ్సక్లబ్ ఆధ్వర్యంలో అందించడం పట్ల కృతజ ్ఞతలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు ఎంజెఎఫ్ కట్ట శ్రీనివాసరెడ్డి, చిత్రం విశ్వనాథ ం, ఉప్పల లక్ష్మా రెడ్డి, వి.శ్రీనివాసరావు, ప్రాధమిక పాఠశాల ప్రదానోపాధ్యాయిని కట్ట మాధవి, ఉపాధ ్యాయులు జి.శ్రీదేవి, జె.శ్రీనివాస్, ఎ.అశోక్‌కుమార్, ఎన్.విజయ్‌కుమార్, ఎం.యాదగిరి, ఎన్.కోటిరెడ్డి, ఎస్‌కె.సబియా, బి.శంకర్, శబీనాతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగస్ట్ 24 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురు వారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీకి భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

మఠంపల్లి ఆగస్ట్ 24 ప్రభాతవార్త

మఠంపల్లి మండలవ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం బిఆర్ఎస్ పార్టీ చిల్లేపల్లి నుండి హుజూర్‌నగర్ వరకు బైక్ ర్యాలీకి భారీగా తరలి వెళ్లారు. ముందుగా మండలవ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు మఠంపల్లికి చేరుకొని మఠంపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం చిల్లేపల్లికి తరలివెళ్లారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు ఖరారు కావడంతో హైద్రాబాద్ నుండి హుజూర్‌నగర్‌కు వస్తున ్న సందర్భంగా చిల్లేపల్లిలో స్వాగతం పలికి బైక్ ర్యాలీ నిర్వహించాలని పార్టీ నిర్ణయించడంతో పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఎంపిపి ముడావత్ పార్వతి, సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, జడ్‌పిటిసి బాణోతు జగన్‌నాయక్, వివిధ గ్రా మాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లలకు వరం కళ్యాణలక్ష్మి పథకం

అడ్డగూడూరు 24 ప్రభాతవార్త



పేదింటి ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరమని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 76 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ ఆడపిల్లల తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు 2014లో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. అనంతరం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను, వైకుంఠ, గ్రామ క్రీడ ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంజయ్య, జడ్పిటిసి జ్యోతి అయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, రైతు కో ఆర్డినేటర్ మేఘారెడ్డి, రైతు సమన్వయ సమితి సభ్యులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు త్రివేణి, జ్యోతి, బిఆర్ఎస్ మండల నాయకులు మహేంద్రనాథ్, సత్యంగౌడ్, భాస్కర్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి వార్త



# అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

జాజిరెడ్డిగూడెం 24 ప్రభాతవార్త



బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు నాయకులు జడ్పిటిసి దావుల వీరప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయం సాధిస్తామన్నారు. మత్స్య కార్మిక సొసైటీ చైర్మన్ మామిడి రవి, కాంగ్రెస్ యూత్ నాయకులు మనుబోతుల నరేష్, నోముల వీర నరసయ్య, వెంకటయ్య, కడెం శ్రీను, వాకిట శ్రీను, బైరు నరేష్, అర్వపల్లి, బింగి సాయి, మామిడి లింగయ్య, పేరబోయిన వినయ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, బిఆర్ఎస్ నాయకులు బైరబోయిన రామలింగయ్య, కణుకు శ్రీనివాస్, కదారి నరేష్, పులిచెర్ల ప్రభాకర్, జిల్లా కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘం ఆధ్వర్యంలో నిరసన

తిరుమలగిరి 24 ప్రభాతవార్త



రాష్ట్రంలో 60 శాతం మంది ఉన్న బడుగు బలహీన వర్గాలకు బిఆర్ఎస్ పార్టీ 23 సీట్లు కేటాయించినందుకు నిరసనగా మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కేటాయించిన సీట్లను పున పరిశీలించి రీ సర్వే చేయించుకొని బిసిలోని కులాలకు టికెట్లు కేటాయించాలని కోరారు. బిజెపి, కాంగ్రెస్‌తో పాటు అన్ని పార్టీలు అన్ని కులాలకు జనాభా ధమాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు మల్లయ్య, అంబటి మహేష్ గౌడ్, ఎల్సోజు చంటి చారి, కాసాని శ్యామ్ యాదవ్, వంగరి బ్రహ్మం, దేవులపల్లి గణేష్, శీలం ఉపేందర్‌గౌడ్, సుంకరి కిరణ్, శ్రీనివాస్, యాదగిరి, మహేష్, సోమయ్య, పి.యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయవంతం పట్ల సంబరాలు

జాజిరెడ్డిగూడెం 24 ప్రభాతవార్త



చంద్రయాన్-3 విజయవంతం సందర్భంగా అర్వపల్లి, నాగారం కెజిబివి పాఠశాలలో విద్యార్థులు గురువారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు ఇస్రో శాస్త్రవేత్తలకు వినూత్న రీతిలో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ శిరీన్ మహమ్మద్, సిఆర్‌టిలు పుష్పలత, సునిత, శ్రీలత, రామకళ, అనూష, మహేశ్వరి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్విస్తోంది

ఆలేరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:



చంద్రయాన్ 3 విజయవంతమైనందున దేశమంతా గర్వపడుతుందని జిల్లా ఉన్నత పాఠశాల ఆలేరు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్ అన్నారు. చంద్రయాన్ 3 విజయవంతమైన సందర్భంగా గురువారం ఆలేరు ఎన్సిసీ యూనిట్ ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమాన్ని హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రుడు దక్షిణ ధ్రువంపై చంద్రయాన్ 3 విజయవంతంగా ల్యాండ్ అయినందుకు సృష్టించిన సందర్భంగా దేశం గర్వపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసీ క్యాడేట్ల ద్వారా ఇస్రో అనే అక్షరాలు రూపొందించి వారికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి, మంద సోమరాజు, సాంబశివ, నవీన్, ఖాజా అలీ, రవి, లక్ష్మమ్మ, కవిత, మేరీ, స్వర్ణలత, విజయలక్ష్మీ, మీరా, దుర్గమ్మ, క్యాడెట్లు కమ్మంపల్లి శ్రీజస్విని, సీస వైష్ణవి, బాను, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి:

ఆలేరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:



తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర, ద్వితీయ మహాసభలను సెప్టెంబర్, 4, 5 తేదీలలో, పద్మశాలి భవన్, బొట్టుగూడె, నల్గొండలో జరిగే చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను చేనేత కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రహదారి బంగ్లాలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గట్టు రాజు, కార్యదర్శి మెరుగు శ్రీధర్, కందగట్ల శ్రీనివాస్, చింతకింది గిరిప్రసాద్, చింతకింది వేణుగోపాల్, వెంగల దాసు, కటకం లక్ష్మణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

జాజిరెడ్డిగూడెం 24 ప్రభాతవార్త



విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల వైస్ ఎంపిపి మారిపెద్ది భవాని, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కబడ్డీ అసోషియేషన్ జిల్లా చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మాపురం జడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయులు, ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

జాజిరెడ్డిగూడెం 24 ప్రభాతవార్త



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్య అధికారి డాక్టర్ అర్జున్ కోరారు. గురువారం మండల పరిధిలోని కాసర్లపాడులో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందించే గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఎల్ఓ పద్మ, యాదగిరి, ఏకస్వామి తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

తిరుమలగిరి 24 ప్రభాతవార్త



తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నివాసంలో జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో మత్స్య కార్మిక సొసైటీ చైర్మన్ మామిడి రవి ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు మనుబోతుల నరేష్, నాయకులు నోముల వీర నర్సయ్య, కడెం వెంకటయ్య, కడెం శ్రీను, వాకిటి శ్రీను, బైరు నరేష్, ఈదుల అర్వపల్లి, బింగి సాయి, మామిడి లింగయ్య, పేరబోయిన వినయ్‌తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## ఈదులపర్రె తండాలో ఘనంగా శీతల పండుగ


తిరుమలగిరి 24 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని ఈదులపర్రె తండాలో శీతల పండుగను గిరిజనులు గురువారం ఘనంగా నిర్వహించారు. బంజారా గిరిజన మహిళలు సంప్రదాయ వేషధారణ దుస్తులతో దప్పుచప్పుళ్లతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు భూక్య పరదేశి నాయక్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 40 లక్షల మంది గిరిజన ప్రజలు జరుపుకునే గొప్ప పండుగ శీతల పండుగ అని ఈ పండుగ రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన యువ నాయకుడు భూక్య కుమార్ నాయక్, నరేష్ నాయక్, రాజు, వినోద్, జై నాయక్, శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు నా జన్మంతా రుణపడి ఉంటా..





- ఆందోల్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- దండు మల్కాపురంనుండి మునుగోడుకు పెద్ద ఎత్తున కార్ల ర్యాలీ
- మళ్ళీ ప్రజలకుసేవ చేసే భాగ్యం దక్కింది
- దివ్యాంగుల పెన్షన్ ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

మునుగోడు ఆగస్ట్ 24 ప్రభాతవార్త

ఆనాటి ఉద్యమ నాయకుడు, ఈనాటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు నా జన్మంతా రుణపడి ఉంటానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రానున్న శాసనసభ ఎన్నికలలో మునుగోడు నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రభాకర్‌రెడ్డిని ముఖ్యమంత్రి ప్రకటించారు. గురువారం బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా మొదటిసారి నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని ఆందోల్ మైసమ్మ ఆలయంలోని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి కెటిఆర్, హరీష్‌రావు, జగదీష్‌రెడ్డిలకు మునుగోడు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో కలిసి దడు మల్కాపురం నుంచి పెద్ద ఎత్తున 300 కార్లతో మునుగోడు మండలకేంద్రానికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేశారు. అనంతరం మండలకేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గవ్యాప్తంగా మండలప్రజాపరిషత్ అధికారులు ఏర్పాటు చేసిన దివ్యాంగులకు పెంచిన ఆసరా పెన్షన్ మంజూరు ఉత్తర్వుల పంపిణీకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా రాష్ట్ర పరిస్థితి లోటులో ఉన్నాదివ్యాంగుల ఉన్నతిని దృష్టిలో పెట్టుకొని సిఎం కెసిఆర్ రూ.1000లు అదనంగా పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం దివ్యాంగులకు పెంచిన చెక్కులను నియోజకవర్గంలోని 6516 మంది దివ్యాంగులకు రూ.2కోట్ల 61లక్ష 68వేల 256ల చెక్కులను దివ్యాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిద మండలాల ఎంపిపిలు కర్నాటి స్వామియాదవ్, మెండు మోహన్‌రెడ్డి, పల్లె కళ్యాణి, జడ్‌పిటిసిలు కర్నాటి వెంకటేశం, వీరమళ్ల భానుమతి, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ జాజుల అంజయ్యగౌడ్, సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, కంచె జ్యోతి, రోజా, వల్లూరి పద్మ, జాజుల వసంత, గుర్రాల పరమేష్, ఎంపిటిసిలు వంటపాక వెంకటమ్మ, లింగయ్య, జిల్లా అధికారులు, మండల అధికారులు, బిఆర్‌ఎస్ నాయకులు బండ పురుషోత్తంరెడ్డి, పగిళ్ల సతీష్, లింగస్వామి, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, పొలగోని సైదులుగౌడ్, డోకూరి వేణుగోపాల్‌రెడ్డి, మందులసత్యం, ఏరుకొండ శ్రీనివాస్, శరత్‌బాబు, మాస జగన్, రావిరాల కుమారస్వామి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో శాస్త్రవేత్తలకు విద్యార్థుల కృతజ్ఞతలు

డిండి, ఆగస్టు 24 ప్రభాతవార్త



జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్ -3ని విజయవంతంగా ల్యాండ్ చేసిన ఇస్రో శాస్త్రవేతలకు కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లి విద్యార్థులు గురువారం తమ పాఠశాలలో థాంక్స్ టూ ఇస్రో అనే ఆకారంలో కూర్చొని చంద్రయాన్-3 మిషన్‌లో ఉన్న శాస్త్రవేతలందరికి ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రాంరెడ్డి, ఉపాధ్యాయులు తిరుపతయ్య, జయరాజు, రమాదేవి, వేణు, లాల్‌సింగ్, లెనిన్‌బాబు, శోభన్‌బాబు, రవి, శైలజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటిల నియామకం

చింతపల్లి,24ఆగస్టు,ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ ఏబిసిడి బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని సెప్టెంబర్ మాసంలో హైద్రాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభలో భాగంగా చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో గురువారం ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ చింతపల్లి మండల ఇన్చార్జ్ సంధ్య యేసు మాదిగ ,సీనియర్ నాయకులు కురుమేటి రాజు మాదిగ, కురుమేటి రామకృష్ణ మాదిగ పాల్గొని నియామక పత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కురుమేటి సైదులు, ఉపాధ్యక్షులు నాగిళ్ల బాబు, కురుమేటి తరుణ్, కురుమేటి శివ, ప్రధాన కార్యదర్శి అభిలాష్ మాదిగ, కార్యదర్శి శివ, ఏకుల జంగయ్య, మాన్యపు రవి, కురుమేటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి బిఆర్‌ఎస్ గెలుపుఖాయం

### ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,24ఆగస్టు,ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ పార్టీ గెలుపు ఖాయం అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కొండమల్లేపల్లి మండలం కొరొని తండాకు చెందిన 60మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారు పసునూరి యుగందర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు రమావత్ తూలిసిరామ్, కొర్ర శంకర్, మంతు నాయక్, కొర్ర రమేష్, రాములు, జబ్బార్‌లాల్, నరేష్, రమేష్, కొర్ర ప్రవీణ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకంలో దళితులను అవమానపర్చన ఎమ్మెల్యే

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి దళితుడికి దళిద బంధు పథకం వర్తింపజేస్తామని గత ఉప ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విస్మరించి దళితులను అవమానపర్చారని బిఎస్‌పి మండల అధ్యక్షులు వంగూరి శ్రీశైలం యాదవ్ ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో జనగాం గ్రామంలో ప్రచారం చేసిన సమయంలో ప్రతి దళితుడికి దళిత బంధు పథకం వర్తింపజేస్తామని చెప్పి నేడు గ్రామంలో ఒక్కరికే కేటాయించడమేమిటన్నారు. రానున్న రోజుల్లో దళితులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

మునుగోడు వార్త

## జై ఇస్రో ఆకారంలో గాంధీజి విద్యార్థులు

చండూరు,24ఆగష్టు,ప్రభాతవార్త:



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చేట్టిన మూన్ మిషన్ చంద్రయాన్ 3 విజయవంతం అవడం చరిత్రలో అత్యంత అద్భుతమని గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు జై ఇస్రో ఆకృతి కూర్చుని శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సాయంత్రం 6:4కు ల్యాండర్ విక్రమ్ చంద్రుడి దక్షిణ ధృవంలో ల్యాండ్ అయ్యింది. ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచిందని, ఇది మన పయనానికి దారితీస్తుందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలకు అంకురార్పణ జరిగిందన్నారు. ఇది భారతజాతి గర్వించదగ్గ విషయమన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు వికలాంగులకు బస్‌పాస్ మేళా

చండూరు,24ఆగష్టు,ప్రభాతవార్త:

నేడు(శుక్రవారం) ఉదయం 8గంటలకు టిఎస్‌ఆర్‌టిసి నల్లగొండ డిపో వారి ఆధ్వర్యంలో వికలాంగుల బస్‌పాస్ మేళా చండూరు బస్‌బస్టాండ్ వద్ద నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. 3వేల పెన్షన్ పొందే వికలాంగులు సదరం సర్టిపికెట్ జీరాక్స్ ఒక ఫోటో, 50 రూపాయలతో చండూరు బస్టాండ్ వద్దకు రావాలని ఆమె తెలిపారు.

## మండలంలో ప్రజా చైతన్యయాత్ర

నాంపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త



మండలంలోని నాంపల్లి, చిట్టెంపాడు, నెమిళ్లగూడెం, వడ్డేపల్లి, లక్ష్మాణాపురం, తిరుమలగిరి గ్రామాల్లో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చల్లమల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యపరిచారు. రానున్న ఎన్నికల్లో అధికార బిఆర్‌ఎస్‌కు ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిఆరంలోకి రాగానే చేపట్టనున్న పలు సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఏక కాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, చదువుకునే విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటర్లు తదితర సంక్షేమ పథకాలను అందజేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము భిక్షం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గఫార్, పట్టణ అధ్యక్షుడు పానుగంటి వెంకటయ్య, మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, చాంద్‌పాషా, ఆయా గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# భారతదేశానికే తలమానికం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

**-దేశంలో ఎక్కడ లేని పథకాలు ఒక్క కేసిఆర్ ప్రభుత్వంలోనే ...**
**-నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి**
**-తుంగతుర్తి ఎమ్మెల్యే డా.గాధరి కిషోర్‌కుమార్**
**-బీఆర్ఎస్ మళ్ళీ అధికారం చేపట్టడం ఖాయం**
**-రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి**



మోత్కూరు, ప్రభాతవార్త :
భారతదేశంలోనే ఏ రాష్ట్రం ప్రవేశపెట్టని అనేక సంకేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి దివ్యాంగులకు రూ.3016 నుండి రూ.4016 వరకు పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి మనస్సున్న మహారాజు కేసీఆర్ అని తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ అన్నారు. మోత్కూర్ మండల కేంద్రంలోని ఎల్ఎం గార్డెన్‌లో దివ్యాంగులకు పెంచిన ఫెన్షన్ ధృవపత్రాలను, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను గురువారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు దీటుగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంకేమ పథకాలు చెపడుతున్నారని, అలాంటి ముఖ్యమంత్రికి మూడోసారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పేద ప్రజల కోసం అనేక సంకేమ పథకాలు చేపట్టి ఏదైతే లక్ష్యం కోసం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో ఆ దిశగా తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి అభినందించి దివ్యాంగులు ఆశీర్వాదించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచెర్ల రామకృష్ణ మాట్లాడుతూ.. 14 సంవత్సరాలుగా ఉద్యమంలో అనేక పోరాటలు చేసి, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారని గత ప్రభుత్వం చెయ్యని సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్డిఓ నాగిరెడ్డి, మోత్కూరు, అడ్డగూడూరు మండలల ఎంపీపీలు, జెడ్పిటిసిలు రక్త కల్పన లక్మినర్సింహారెడ్డి, దర్శనల అంజయ్య, బోరిపెల్లి శారద సంతోష్‌రెడ్డి, జ్యోతి అయోధ్య రాములు, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, మార్కెట్ చైర్మన్ కునతం యాకూబ్ రెడ్డి, వైస్ ఎంపీపీ పుష్పక లక్ష్మి, మోత్కూరు, అడ్డగూడూరు పీఏసీఎస్ చైర్మన్‌లు కంచెర్ల అశోక్‌రెడ్డి, కొన్నల వెంకటేశ్వర్లు, మోత్కూరు(ఎం) తహసిల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ మనోహార్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, రైతు సమన్వయ సమితి అధ్యకులు కొండా సోమల్లు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యకులు పొన్నబోయిన రమేష్ మున్సిపాలిటీ అధ్యకుడు బొడ్డుపెల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఓయుజేఏసీ నాయకులు మర్రి అనిల్, మండల మహిళా నాయకురాలు మల్లెం అనిత, చెగోలి



మంజుల, దబ్బెటి శైలజ, కట్ట ఇంద్రాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**



దేవరకొండ,24ఆగష్టు,ప్రభాతవార్త:
సిఎం కెసిఆర్ , మున్సిపల్‌శాఖ మంత్రి కెటిఆర్ సహకారంతో దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు రూ.30కోట్లు, నియోజకవర్గంలో 22పల్లె దవా ఖానాలకు రూ.4.40కోట్లు కొత్తగా మంజూరు అయ్యాయని తెలిపారు.మండలంలో గొట్టి ముక్కల, తాటికోల్; మైనంపల్లి,ముదిగొండ, కొండ భీమనపల్లి, చందంపేట మండలంలో తిమ్మా పురం, డిండి మండలంలో తవక్లాపూర్, వీరబోయిన పల్లి, కందుకూరు, ఎర్రారం, బొగ్గులదోన, టి గౌరారం, వావిల్‌కోల్, కొండ మల్లేపల్లి మండలంలో చెన్నారం, ఘాజినగర్; పెండ్లిపాకల, చింతకుంట్ల , కోల్‌ముంతల్ పహాడ్, పిఏపల్లి మండలంలో బాలాజి నగర్ తండా, మాదాపూర్ గ్రామాలకు పల్లె దవాఖా నాలు మంజూరు అయినట్లు వెల్లడించారు ఒక్కో దవాఖానాకు 20లక్షల చొప్పు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే వివరించారు. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభి స్తామని అన్నారు.నియోజకవర్గ ప్రజల అవస రాలకు అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహరించిన సిఎం కెసిఆర్; వైద్యశాఖ మంత్రి హరీష్‌రావులకు ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో జెడ్పీటిసి సలహాదారుడు మారు పాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపిసి చింతపల్లి సుభాష్, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, లోకసాని తిరుపతయ్య, పొన్న బోయిన సైదులు, జయ ప్రకాష్ నారాయణ, మహ్మద్ రైస్, చిత్రం ప్రదీప్, అశోక్, ఇలియాస్,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను చేపట్టిన ఎమ్మెల్యే చిరుమర్తి

రామన్నపేట, ఆగస్టు24 ప్రభాతవార్త
మండలంలోని బోగారం, నిధాన్‌పల్లి, ఇంద్రపాలనగరం గ్రామాలలో గురువారం స్దానిక



ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. బోగారంలో 10లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సి.సి రోడ్ల పనులను, డ్రైనేజీ నిర్మాణ పనులను, 23లక్షల నిధులతో ఏర్పాటు చేయనున్న బోగారం-నిధాన్‌పల్లి మట్టిరోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించారు. అలాగే నిధాన్‌పల్లిలో 10లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్ల పనులను, డ్రైనేజీ నిర్మాణ పనులను, 10లకల నిధులతో నిర్మించనున్న గ్రామపంచాయితీ కార్యాల యం అదనపు గదుల పనులను ప్రారంభించారు. ఇంద్రపాల నగరంలో 15లక్షల రూపాయలతో ఏర్పాటు చేనున్న సి.సి రోడ్ల పనులను, డ్రైనేజీ పనులను, 15లక్షలతో నిర్మించనున్న గౌడ సంఘం భవన నిర్మాణ పనులను, 15లక్షల వ్యయంతో నిర్మించనున్న రజక సంఘం భవన నిర్మాణ పనులను, 15లక్షల నిధులతో నిర్మాణం చేయనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి, ఎం.పి.పి జ్యోతి, టీఆరెస్ మండల అధ్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేషం, సర్పంచులు అంతటి పద్మరమేష్, గుత్తా నర్సింహారెడ్డి, కాటేపల్లి సిద్దమ్మ, ఎడ్ల మహేంధర్‌రెడ్డి, రేఖ యాదయ్య, ఎం.పి.టి.సిలు తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, ఎం.డి ఆమేర్, కడారి స్వామి, బందెల రాములు, బద్దుల రమేష్, పోతరాజు సాయి, మంటి లింగస్వామి, రామిని రమేష్ పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై
# సమీక్ష సమావేశం

తుంగతుర్తి 24 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాపై నియోజకవర్గ స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ యాదగిరిరెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 21న ప్రచురించిన ఓటరు జాబితాపై ఏలాంటి ఆక్షేపణలు ఉన్న వచ్చే నెల 19వ తేది లోగా దరఖాస్తు చేయాలన్నారు. అనంతరం వాటిని పరిశీలించి వచ్చే నెల 28వ తేదిన తొలగిస్తామని అన్నారు. అక్టోబర్ 4వ తేదిన ఓటరు లిస్టు ఫైనలైజేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 26 మరియు 27వ తేది అక్టోబర్ రెండు మూడవ తేదిలలో ఓటర్ నమోదుపై స్పెషల్ క్యాంపియన్ నిర్వహిస్తున్నందున ఆయా గ్రామాల్లో ఉన్న బిఎల్ఓలు వారి వారి పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి ఓటర్ నమోదు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. అనంతరం బూత్ లెవల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిటి హరిచంద్రప్రసాద్, రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్లు మహమూద్ అలీ, రవిందర్‌రెడ్డితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బూత్ ఆఫీసర్లు, రెవెన్యూ సిబ్బంది, అంగనివాడీ టీచర్లు పాల్గొన్నారు.

## షీ టీమ్స్ సైబర్ నేరాలపై
# అవగాహన సదస్సు

నల్లగొండటౌన్ ఆగస్ట్ 24 ప్రభాతవార్త



నల్లగొండ ఎస్పీ కె.అపూర్వరావు ఆదేశానుసారం షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాని న్ గురువారంపట్టణంలోని డాన్‌బోస్కో స్కూల్‌లో 500మంది పిల్లలకు నల్లగొండ షీ టీమ్ బృందం ఏర్పాటు చేసింది. షీ టీమ్స్, మహిళల భద్రత, రక్షణ, 100 డయల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీనెంబర్ 1930 గురించి, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్ధాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారినపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, రోడ్డుప్రమాదాల నివారణ, కుల వివక్ష, అంటరానితనం, బాల్య వివాహాలు, 100 డయల్, ఆట, పాటలు, స్పీచ్ ద్వారా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం జిల్లా ఇంఛార్జ్ సీఐ రౌతు గోపి, షీ టిం సిబ్బంది, పోలీస్ కళబృందం ఉన్నారు.

## చంద్రయాన్-3 విద్యార్ధుల సంబరాలు

భువనగిరి ప్రభాతవార్త:
భారతదేశ గర్వించదగ్గ చంద్రయన్ 3 విజయవంతం అవ్వడాన్ని స్థానిక శ్రీ చైతన్య స్కూల్ విద్యార్ధులు యాజమాన్యం ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.పెద్దన్న మాట్లాడుతూ.. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ధీటుగా మన దేశం కూడా సాంకేతికంగా, వైజ్ఞానికంగా అభివృద్ధి చెందుతుందని, విద్యార్ధులు సమిష్టిగా ఈ దేశ ప్రగతికి, అభివృద్ధికి పాటుపడాలని, చంద్రయాన్ 3 విజయంతో మన దేశ పౌరుల కృసి, పట్టుదల ప్రపంచానికి తెలిసిందని అన్నారు. ఏటీఎం వెంకట్, ఆర్ఎస్ఎస్ వినోద్ ఆధ్వర్యంలో విద్యార్ధులకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డీన్ శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.